# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

## The Bombay Andhra Mahasabha & Gymkhana

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

మే-జూన్ 2012

# దర్పణం

మహాసభ సభ్యులందరికి

స్వాతంత్ర్య దినోత్సవ

శుభాకాంక్షలు



లోకల్ ట్యాలెంట్ షో

2012

ఆంధ్రమహాసభ మహిళాశాఖకు



వసంతాలు


SV
SINCE : 1985
S. V. CLASSES
(The Scholar's Classes)
Hearty Congratulations !
TO THE S.S.C. - 2012 TOPPERS
92.36% DIVYA GUPTA IES, Modern Eng. School
92.36% SOMAL SOUMYA Gen. Education High School
91.55% AGRAWAL PRIYA Holy Cross High School
90.00% AKSHAY JAISWAL V.B.M. Model High School
89.06% BINGI ARCHANA Holy Cross High School
89.06% ADEPU DIVYA Holy Cross High School
88% BANDI DHARANI (Holy Cross)
87% SAMALA SUVESH (A.E.S.H.S)
87% PEDWAL ANKIT (Marvadi Vidyalaya)
86% GAJENGI VINEETA (Sacred Heart)
86% KURAPATI RAJINI (A.E.S.H.S)
85% SAMBARU ADITYA (A.E.S.H.S)
85% AKSHATA ASHOKAN (Convent Girls)
85% BOLLAVATRI KOMAL (Holy Cross)
84% SHAIKH SHOAIB (IES : V.N. Sule)
87% AMBATI SAINATH (A.E.S.H.S)
84% Y. PRATIKSHA (Convent Girls)
84% KHAN SAIF ALI (Marvadi Vidyalaya)
83% YADAV SURAJ (V.B.M High School)
83% ENJAPURI SAMEER (Da'Silva High School)
82% KODAM SHRUTI (A.E.S.H.S)
82% KOTUR NITIN (A.E.S.H.S)
82% KHAN IBRAN (Marvadi Vidyalaya)
82% SHUKLA PAWAN (Marvadi Vidyalaya)
81% MERUGU SOUJANYA (S.V.M.H.S)
81% PAL SANJEEV (Holy Cross)
81% SINGH RAVI (V.B.M High School)
81% KHATATE AKSHAY (Modern Eng.)
80% DHEVARSHETTY ROHAN (Da'Silva High School)
80% DIBAG SHAFAQUE (Sacred Heart)
80% KHEDEKAR DANASHRI (Modern Eng.)
80% BATHULA KRISHNAVENI (A.E.S.H.S)
80% GAJENGI RUPA (A.E.S.H.S)
See Page 32 for More Results
Now Admissions are Open for
XI + XII SCIENCE
A COMPLETE COURSE FOR ISEET
Indian Science Engineering Entrance Test 2014
2 YEARS COURSE FOR STD.XI + XII + ISEET (MAIN & ADVANCE)
A COMPLETE COURSE FOR NEET
National Eligibility cum Entrance Test 2014
2 YEARS COURSE FOR STD.XI + XII + NEET
XI & XII COMMERCE

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamsi Napoo Road, Dadar (E), Mumbai - 400014. Tel. 24144377 / 24144388, Fax: 24119832.



సారథ్యం
**పోతు రాజారాం**

సంపాదకులు
**కె. బాబురావు**

సమన్వయ సంపాదకులు
**నడిమెట్ల యెల్లప్ప**
**గుంటుక పరుశురాం**

సహ సంపాదకులు
**కొంకల థామస్ రెడ్డి**
**బడుగు విశ్వనాథ్**
**జి. గంగారాజం**


## మా మాట

*గౌరవ సభ్యులందరికీ నమస్కారం.*

ఇటీవల మనమందరం విజయవంతంగా నిర్వహించిన **"అఖిల భారతీయ నృత్యోత్సవం 2012"** మరియు **"12 గంటల నిర్విరామ సంగీత భారతీయం 2012"** తెలుగు ప్రజల మనోగతానికి అద్దం పట్టేలా ప్రదర్శింప బడ్డాయి. ఈ కార్యక్రమాలు ఆహూతులను అద్భుతంగా ఆకట్టుకున్నాయి. అదే విధంగా ఈ సంవత్సరం **"స్వాతంత్ర్య దినోత్సవ"** వేడుకలలో భాగంగా **"లోకల్ ట్యాలెంట్ షో - 2012"**(ఫైనల్స్) మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ **నృత్యకార్యక్రమాలు** ప్రదర్శింపబడును. ఇవి మీ హృదయాలకు హత్తుకు పోయేలా తీర్చిదిద్ది మీముందుంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నాము. అలాగే మన విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించే అంశంలో బాగంగా **"స్కాలర్‌షిప్స్"** ఈ సందర్భంగా ప్రదానం చేయబడును. కావున ఈ కార్యక్రమాలను తిలకించి ప్రదర్శనలను జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తున్నాము. మహాసభ నిర్వహించబోయే బృహత్తర కార్యక్రమాలతో పాటు మహాసభ అభ్యున్నతకి, ప్రగతికి కావలసిన వినూత్న కార్యక్రమాల వివరాలు, సలహాలు, సహకారాలు అందించ వలసినదిగా కార్యవర్గం తరపున విన్నవిస్తూ......

మీ

**కె. బాబు రావు**
*సంపాదకులు*

# మహాసభలో జరుగబోయే కార్యక్రమాలు

## తేది 21-07-2012, శనివారం, సా॥ 6.00 గంటలకు "నవ్వుకుందాం రండి" (హాస్యావధాన రూపకం)




ఆంధ్రమహాసభ లిటరరీ & జింఖానా ఆధ్వర్యంలో తేది 21-07-2012 శనివారం సాయంత్రం 6.00 గంటలకు సాహితీ కార్యక్రమం **"నవ్వుకుందాం రండి"** (హాస్యావధాన రూపకం) శ్రీ జె.ఎల్. నరసింహం, హైదరాబాదు గారిచే నిర్వహించబడును. సుప్రసిద్ధ హాస్య చక్రవర్తి శ్రీ జె.యల్. నరసింహం గారి రూప కల్పనలో రూపుదిద్దుకొన్న ఈ నూతన ప్రక్రియ "హాస్యావధానం" ఇటీవల బహుళ ప్రచారంలోవున్నది. నవ్వు నాలుగు విధాల చేటు ఒకప్పటి మాట - నవ్వు నాలుగు విధాల గ్రేటు నేటి మాట. హాస్య బ్రహ్మ కీ॥శే॥ జంధ్యాలగారు అన్నట్టు నవ్వించగలగడం భోగం, నవ్వలేకపోవడం రోగం. నవ్వితే హృదయ స్పందన బాగుపడుతుంది. నాడులన్నీ చైతన్యవంతమవుతాయి.



ఇట్టి సాహితీ కార్యక్రమానికి ముంబయి పరిసర స్థానిక రచయితలు, కవులు, సాహిత్యాభిమానులు, భాషాభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవల్సిందిగా మనవి.

"నవ్వించగలవారే గ్రేటు.... నవ్వితే మనసంతా స్వీటు,.... నవ్వలేనోడు కేటు...... నవ్వులకే వేద్దాం ఓటు!..." రండి నవ్వుకుందాం

## తేది 03-08-2012, శుక్రవారం, "వరలక్ష్మీ వ్రతం" వేడుకలు




ఆంధ్రమహాసభ మహిళాశాఖ ఆధ్వర్యంలో 03-08-2012 శుక్రవారం ఉదయం 9.00 గంటలకు శ్రావణమాసం మూడవ శుక్రవారం "వరలక్ష్మీ వ్రతం" వైభవంగా జరుపబడును. ఈ కార్యక్రమంలో భక్తి గీతాలు, నృత్యాలు మొదలగునవి ఉంటాయి. మహిళలందరూ పూజలో పాల్గొని పసుపు కుంకుమలతో పాటు మహా ప్రసాదాలను స్వీకరించి, వరలక్ష్మీ దేవి దివ్యాశీస్సులను పొందాలని మహిళా శాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత కోరుచున్నారు.




## తెలుగు విద్యార్థులకు శుభవార్త

పదవ, పన్నెండవ తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆంధ్రమహాసభ తరపున స్కాలర్‌షిప్ అందించాలని తీర్మానించాము. ముంబై కాస్మోపాలిటన్ నగరంగా అభివృద్ధి చెందినప్పటికి ముంబై నిర్మాతలైన తెలుగువారిలో ఎక్కువ శాతం మంది ఇంకా కార్మికులుగా కటిక పేదరికంలో మగ్గిపోతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో వారి పిల్లలు కూడా జీవితంలో ఎదగాలంటే విద్యార్హతలు తప్పనిసరిగా మారాలి. పేదరికంలో ఉంటూ కూడా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలన్న సదుద్దేశ్యంతో **'స్కాలర్‌షిప్'** ఇవ్వాలని నిర్ణయించాము. అందుకు కావాల్సిన నియమనిబంధనలతో కూడిన ఫారం ఆంధ్రమహాసభ కార్యలయంలో లభించగలదు. దాన్ని తీసుకొని అర్హతలు, ఆర్థికంగా అవసరం ఉన్న విద్యార్థులు ఆ ఫారం నింపి ఇవ్వగలరని మనవి. అర్హులైన విద్యార్థులకు బుధవారం, 15-08-2012 నాడు సభాముఖంగా స్కాలర్‌షిప్‌లు అందబడును. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకో గలరని మనవి.

## Felicitation to Meritorious Students on 15th August 2012

Students secured 70% and above in H.S.C. and 75% above in S.S.C.
are requested to submit a copy of their mark sheet on or before 5th August, 2012

***Scholarships for Needy Students***

The Bombay Andhra Mahasabha & Gymkhana is here by announcing Scholarships for S.S.C. & H.S.C. Students Passed during the year 2011-2012 on the basis of Merit cum Means

**For more details contact BAMS Office Staff**

## తేది 05-08-2012, ఆదివారం, "వివాహ వేదిక"

ఆంధ్రమహాసభ మహిళాశాఖా ఆధ్వర్యంలో 05-08-2012 ఆదివారం మధ్యాహ్నం 3.00 గంటలకు "వివాహ వేదిక" కార్యక్రమం నిర్వహించబడును. పెండ్లీడు వచ్చిన పిల్లలకు వివాహ సంబంధాలు చూడాలనుకునే తెలుగు వారికి ఇదొక సదవకాశం. పెళ్ళి సంబంధాలు చూడాలనుకొనే తల్లిదండ్రులకు ఇదొక చక్కని అవకాశం. కావున ఇష్టమున్నవారు వారి పెళ్ళీడు పిల్లలతో పాటు వచ్చి ఈ వివాహ వేదిక కార్యక్రమంలో వారి తల్లి తండ్రులతో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవలసినదిగా అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత కోరుచున్నారు.



**"VIVAHA VEDIKA"** being conducted by Mahila Sakha on 05.08.2012 Sunday at 3.00 p.m. in Andhra Mahasabha. Interested boys and girls along with their parents may participate in the programme.

## తేది 15-08-2012, బుధవారం, "స్వాతంత్ర్య దినోత్సవ" వేడుకలు




ఆగస్టు 15, బుధవారం ఉదయం 10 గంటల నుండి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మన జాతీయ పతాకం మూడురంగుల "జెండ వందనం"తో ప్రారంభించబడును. తదుపరి "లోకల్ ట్యాలెంట్ షో - 2012" (ఫైనల్స్) ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ నృత్యకార్యక్రమాలు ప్రదర్శింపబడును. నృత్యప్రదర్శనలో విజేతలకు బహుమతుల ప్రదానం చేయబడును. అలాగే 10వ తరగతి మరియు 12వ తరగతులలో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం, అర్హులైన విద్యార్థులకు "స్కాలర్‌షిప్స్" ప్రదానం చేయబడును. ఈ కార్యక్రమానికి సభ్యులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి.

## తేది 11-09-2012, మంగళవారం, "మహిళాశాఖ 60వ వార్షికోత్సవ" వేడుకలు

ఆంధ్రమహాసభ మహిళాశాఖ ఆధ్వర్యంలో తేది 11-09-2012 మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల నుండి **"మహిళాశాఖ 60వ వార్షికోత్సవములు"** జరుగును. సభలో మహిళాశాఖ ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అనేక విజ్ఞాన, వినోద, నృత్య కార్యక్రమములతో పాటు "కవియిత్రుల సమ్మేళనం" నిర్వహించబడును. బొంబాయి లోని కవయిత్రులందరూ వారివారి కవితలను వినిపింప కోరుతున్నాము మరియు పిల్లలకు మహిళలకు "ఫాన్సీ డ్రస్సు" పోటీలు నిర్వహించబడును. ఈ కార్యక్రమములలో పాల్గొనువారు 10 రోజుల ముందుగా అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి (9320036339)కు గాని, కార్యదర్శి సోమల్ లత (9322706123)కు గాని తెలియ చేయవలెను. మహిళలందరూ ఈ కార్యక్రమములలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.






ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

The Bombay Andhra Mahasabha & Gymkhana

సమర్పించు

Presents

# లోకల్ ట్యాలెంట్ షో

# LOCAL TALENT SHOW

2012 **కేవలం తెలుగు వారికి మాత్రమే** 2012

*Prove your worth through your Talent*

**Group & Solo Performance**

- Dance
  Classical, Folk & Film
- Singing
  Classical, Folk & Film

**Only Solo Performance**

- Instrumental
- Fancy Dress
- Acting

- Age Group : A - 6 years to 12 years
- Age Group : B - 13 years to 18 years
- Age Group : C - 19 years to 30 years
- Age Group : D - 31 years above

**Audition Dates : 4th & 5th of August, 2012, Timing : 10.00 am to 1.00 pm & 2.00 pm to 6.00 pm**

**Final Performance and Results on : Wednesday, 15th August, 2012, at 10.30 am**

**గమనిక**

- క్లాసికల్ సింగింగ్ & క్లాసికల్ డాన్స్ తప్ప పోటీకి వచ్చే ప్రతి అంశం దేశభక్తికి సంబంధించినదై యుండాలి
- ఫ్యాన్సీ డ్రెస్ (సోలో)లో పాల్గొనేవారు కేవలం భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే అంశాన్ని ఎన్నుకోవాల్సి యుంటుంది.
- అటువంటి వాటికే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
- పోటీల్లో పాల్గొనువారు 5 నిమిషాలు మించకుండా మాత్రమే చేయాలి.
- డాన్స్‌కు సంబంధించిన సి.డి.లు పాల్గొనువారే తెచ్చుకోవాలి
- ప్రతి గ్రూప్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన వారు శనివారం,15.08.2012 రోజున సాయంత్రం 6.30 గంటలకు ఆంధ్రమహాసభలోని ఆడిటోరియంలో జరుగబోవు సాంస్కృతిక కార్యక్రమంలో ప్రదర్శన ఇవ్వవలసి యుండును.
- వచ్చిన ఎంట్రీలలో పోటీకి ఎన్నికైన వారికి ఫోను ద్వారా తెలుప బడును.

**Entry Fees for Solo : Rs. 50/- & for Group : Rs. 200/-**

**Last Date for Registration : 31st July, 2012**

**Venue** **The Bombay Andhra Mahasabha & Gymkhana, Auditorium**

Certificates will be given to all Participants, gifts also will be given to Ist, 2nd & 3rd winners on 15th August, 2012

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamsi Napoo Road, Dadar (E), Mumbai - 400014. Tel. 24144377 / 24144388, Fax: 24119832.

ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా సమర్పించు — The Bombay Andhra Mahasabha & Gymkhana Presents

## లోకల్ ట్యాలెంట్ షో 2012 — LOCAL TALENT SHOW 2012

**కేవలం తెలుగు వారికి మాత్రమే**

## Entry Form

Applicant photo

**1. Full Name** : ______________________

**2. Father / Husband's Name** : ______________________

**3. Name of Guru** : ______________________

**4. Date of Birth** : ______________________

**5. Full Address** : ______________________

______________________

Phone No. Home : ______________ Office : ______________

Mobile No. : ______________ E-mail : ______________

**6. Please Mark ☑ of your choice :**

Performing : a). Solo ☐ b). Group ☐

**7. Performing on:** a) CD ☐ b) Live Orchestra ☐

**8. Group performance :**

- **Dance :**
  a). Classical ☐ b). Folk ☐ c). Film ☐
- **Singing :**
  a). Classical ☐ b). Folk ☐ c). Film ☐

Num. of Perticipants : ______________

**Solo performance :**

- Dance ☐
- Singing ☐
- Instrumental ☐
- Fancy Dress ☐
- Acting ☐

Name of the song for performance in Dance & Singing (If film song, name of the movie):

______________________

- ➡ Age Group : A - 6 years to 12 years ☐
- ➡ Age Group : B - 13 years to 18 years ☐
- ➡ Age Group : C - 19 years to 30 years ☐
- ➡ Age Group : D - 31 years above ☐

9. **Registration Fee particulars**

for Solo Rs. 50/- & Group Rs. 200/-

Receipt No.: ______________ Dated : ______________

**Note : Every perticipant is eligible to participate in any ONE of the Items only**

## తేది 14-03-2012, బుధవారం, "అంతర్జాతీయ మహిళా దినోత్సవ" వేడుకలు



ఆంధ్రమహాసభ మహిళాశాఖ ఆధ్వర్యంలో 14 వ తేది బుధవారం ఉదయం 11 గంటల నుండి "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. మహిళా దినోత్సవం సందర్భంగా ఇద్దరు ప్రముఖ మహిళలకు "విశిష్ట మహిళ" పురస్కారం ఇవ్వడం జరిగింది. తెలంగాణా విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రముఖ రచయిత్రి డా॥ త్రివేణి గారికి మరియు ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటి హైస్కూల్ & జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ శ్రీమతి కె. సుజాతా మూర్తి గార్కి 'విశిష్ట' మహిళా పురస్కారం ప్రదానం చేయడం జరిగింది. గత మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో వీరందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేయబడినది. మహిళాశాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికలతో సన్మాన మూర్తులను ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఈ సందర్భంగా డా॥ వి. త్రివేణి గారు మాట్లాడుతు మహిళా సంఘటిత శక్తిని చాటడానికి, స్త్రీ చైతన్యాన్ని దశదిశలుగా విస్తరింపచేయాడానికి ఇటువంటి మహిళా దినోత్సవాలు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. తనను విశిష్ట మహిళగా సన్మానించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే కె. సుజాతా మూర్తి గారు మాట్లాడుతూ ఈ నాటి మహిళ సామాజిక, ఆర్థిక రాజకీయ, సాంకేతిక రంగాలలో విజయ పరంపరను కొనసాగిస్తుందన్నారు. గౌరవ ప్రదమైన అధ్యాపక వృత్తిని ఎంచుకోవడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. తనను విశిష్ట మహిళగా ఎంపిక చేసి సన్మానించినందుకు కృతజ్ఞతలు తెల్పారు. తదనంతరం మహిళాశాఖ అవిర్భావం నుండి అధ్యక్ష, కార్యదర్శి స్థానంలో పదవులనలంకరించిన పలువురిని పుష్పగుచ్ఛం, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. వారి సేవలను గుర్తించి సన్మానించినందుకు సన్మానగ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. తరువాత బి. అర్చన మరియు టి. యశశ్వి అనే ఇద్దరు యువతులను సభకు పరిచయం చేశారు. బి. అర్చన అనే యువతి మోటరుబైక్ నడపడంలో నేర్పరి. ఎన్నో సార్లు బొంబాయి నుండి శిర్డి దాకా ఇంకా అనేక చోట్ల బైక్‌పై దూరప్రయాణం చేసింది. ఇంకా 'తెలుగు ముంబయ్‌కర్స్' అనే సంస్థను స్థాపించింది. ఇక టి. యశశ్వి 'కరాటే'లో బ్లాక్ బెల్టు సాధించింది. చదువులో ఎంతో చురుగ్గా వుండే ఈ అమ్మాయి చిత్రలేఖన, కాలీగ్రఫీ, స్విమింగ్ రంగాలలో ప్రతిభను కనబరిచి పదవ తరగతిలో 89% మార్కులు సంపాదించి ఆంధ్రమహాసభవారిచే పురస్కారం అందుకొన్నది. వీరిని కూడ పుష్పగుచ్ఛం, కానుకలతో సత్కరించారు. ఇదే కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళల వస్త్రధారణను పలువురుమహిళలు ప్రదర్శించారు. ఇందులో పొన్నూరి శ్రీకళ, ఇందిరలు వరుసగా మొదటి, రెండవ బహుమతులు గెలుపొందగా, దేవీరావు, పి.పద్మ ప్రోత్సాహక బహుమతులుసాధించి 'పొందికైన మహిళ' అనే బిరుదులను పొందారు. ఇంకా మహిళాశాఖవారు ఇద్దరు పేద విద్యార్థులకు చదువు నిమిత్తం కొంత ధనసహాయము అందజేశారు. ఆంతేగాక అచ్చతెలుగులో ఒక నిముషం తెలుగు మాట్లాడటం, ప్రముఖ మహిళలపై ఉపన్యసించడం, పద్యాలు, పాటలు, హౌసీ మున్నగునవి నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు చిరుకానుకలతో వీడ్కోలు పలికారు. కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన మహిళాశాఖ కార్యవర్గాన్ని ప్రశంశించారు. తదనంతరం భోజన కార్యక్రమంతో వేడుకలు ముగిశాయి. సభకు విచ్చేసిన వారందరికీ మహిళాశాఖ కార్యవర్గం అధ్యక్షులరాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత ధన్యవాదాలు తెలిపారు.



# తేది 24-03-2012, శుక్రవారం, "అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం" మరియు "ఉగాది" వేడుకలు

ఆంధ్ర మహాసభలో తేది 24.03.2012 న శుక్రవారము సాయత్రం 06.00 గంటల నుండి శ్రీ నందన నామ సంవత్సర ఉగాది వేడుకలతో పాటు "అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ" వేడుకలు ఆంధ్రమహాసభ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ప్రార్థన గీతాన్ని శ్రీమతి పొన్నూరి భారతలక్ష్మి మరియు  శ్రీమతి సోమల్ లత గారు ఆలపించారు. కార్యక్రమంలో తొలుత నందన నామ సంవత్సర పంచాంగ శ్రవణాన్ని వేదపండితులు శ్రీ తాదూరి మోహన్ గారు చేశారు. రాబోయే సంవత్సర రాశి ఫలితాలను చక్కగ వివరించి తెలిపారు. నందన నామ సంవత్సరంలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తారని, అన్నింటా స్త్రీ ఆధిపత్యం చెలామణి అవుతుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయిని చెప్పారు. తరువాత లిటరరీ & జింఖానా ఉపాధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప, సంయుక్త కార్యదర్శి  గుంటుక పరుశురాం కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో జక్కని గంగాధర్, పొన్నూరి భారతలక్ష్మి, గోవర్ధన్, గుజ్జం బాలరాజు, సంగెవేని రవీంద్ర, గుజ్జపు కిషన్, థామస్ రెడ్డి, నడిమెట్ల యెల్లప్ప, గట్టు నర్సయ్య కవితలు చదివి వినిపించగా మాతృభాషపై మరియు ఉగాదిపై గట్టు నర్సయ్య, డా॥ హరికిషన్, భోగ సహదేవ్ మరియు గుంటుక పరుశరాం పద్యాలు, గేయాలు ఆలపించారు.  సీనియర్ ఉపాధ్యాయుడు థామస్ రెడ్డి చిన్న వయస్సులో పిల్లలను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేస్తే ఆ చిన్నారి అనుభవించే వేదన గురించి కవితను గేయ రూపంలో ఆలపించారు. నడిమెట్ల యెల్లప్ప తన తల్లిదండ్రులపై కవిత వినిపించారు.కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులందర్నీ ముఖ్యఅతిథులు, మహాసభ కార్యవర్గం శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అథితిగా  దేనా బ్యాంకు, జనరల్ మేనజర్, శ్రీ ఎమ్.రామా రావు, గౌరవ అథితులుగా హైదరాబాద్ నుండి "కవి శిరోమణి" రావికంటి వసునందన్ గారు వేదిక నలంక రించారు.తరువాత ముఖ్య అతిదిని మరియు గౌరవ అతిధిగారిని మహాసభ అధ్యక్షులు శ్రీపోతు రాజారాం, ప్రధాన కార్యదర్శి కె. బాబురావు గారు, ధర్మకర్తల మండలి చైర్మెన్ శ్రీ ఎల్.వి.రావు, కార్యదర్శి కె. రమేష్‌బాబు గార్లు కలసి శాలువా, మొమెంటో పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ముఖ్య అతిథి ఎమ్.రామారావు గారు మాట్లాడుతూ ఆంధ్రమహాసభ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించి తన చిన్ననాటి ఉగాది పండుగను గుర్తుచేసిందని, ఇంత బిజీ లైఫ్‌లో కూడ మన మాతృభాషను మన సాంప్రదాయాలు సంస్కృతులను మరచి పోకుండా కాపాడు కోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అవసరమైతే మున్ముందు మహాసభకు తనవంతు సేవలు అందించదానికి ముందుంటానని హామీ ఇచ్చారు. గౌరవ అథితి రావికంటి వసునందన్ గారు తొలుత మాతృభాషా దినోత్సవ ప్రాముఖ్యతను, దాని విలువలను వివరిస్తూ నందననామ సంవత్సరాన్ని విశ్లేషిస్తూ చక్కటి గేయాలు ఆలపించారు. అచ్చమైన తెలుగుతనాన్ని ఆంధ్రమహాసభలో చూస్తున్నానని కొనియాడారు. నగరంలోని తెలుగు సంఘాలు, సంస్థలకు ఆంధ్రమహాసభ ఆండ్ జింఖానా మాతృ సంస్థగా, ఆదర్శంగా నిలుస్తూ తద్వారా తెలుగువారికి అండగా నిలవాలని కవి శిరోమణి, ఆచార్య రావికంటి వసునందన్ ఆకాంక్షించారు. ఆంధ్రరాష్ట్రానికి దూరంగా ఉంటున్నా మహాసభ స్థానిక కవులను ప్రోత్సహించడం ఆనందదాయకమన్నారు. నగరంలోని తెలుగు కవులను వెలికితీసేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం కార్యక్రమాన్ని ఏర్పాటుచేసుకొని వారి కవితలతో ఉమ్మడి పుస్తకం రూపొందిస్తే వారికి మరింత ఉత్సాహం లభించి భావితరాలవారికి ఉపయోగపడే కవితలను రాయగలరని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో కంటే తెలుగు భాష, సంప్రదాయాలకు ప్రవాసాంధ్రులు జీవం పోస్తున్నట్లు పేర్కొన్నారు. కవులంతా ఓ కమిటీగా ఏర్పడి భాషాభివృద్ధికి కృషిచేయాల్సిందిగా పిలుపునిచ్చారు.









అధ్యక్షులు పోతు రాజారాం గారు, ప్రధాన కార్యదర్శి కె.బాబురావు గారు ధర్మకర్తల మండలి చైర్మెన్ ఎల్.వి.రావు గారు మహాసభలో జరుగబోయే కార్యక్రమాలను వివరించారు.

ఈ కార్యక్రమానికి ఎందరో తెలుగు ప్రముఖులు, మహాసభ కమిటీ సభ్యులు, మహిళా శాఖ సభ్యులు మరియు ధర్మకర్త మండలి సభ్యులు హాజరయ్యారు. చివరిగా లిటరరీ & జింఖానా సంయుక్త కార్యదర్శి గుంటుక పరుశురామ్ వందన సమర్పణ చేయగా అందరు ఉగాది పచ్చడి స్వీకరించి తదనంతరం అల్పాహారాన్ని ఆరగించారు.

## మంచి మాట



వినయం లేని విద్య,
సుగుణం లేని రూపం,
సదుపయోగం కాని దనం,
శౌర్యంలేని అయుదం,
ఆకలి లేని బోజనం,
పరోపకారం చేయని జీవితం వ్యర్థమైనది
- స్వామీ వివేకానంద

ఆంధ్రమహాసభ జీవిత సభ్యులకు
మరియు
ముంబయి పరిసర ప్రాంత తెలుగు జనావళి
అందరికీ

స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

గుంటుక పరుశురామ్
రాష్ట్రవాది ముంబయి ప్రదేశ్ OBC అధ్యక్షులు
సంయుక్త కార్యదర్శి లిటరరీ & జింఖానా, ది ముంబాయి ఆంధ్రమహాసభ & జింఖానా
న్యాయశాఖ అధ్యక్షులు, పద్మశాలి సమాజ సుధారక మండలి, వర్లి

# తేది 31-03-2012 శనివారం మరియు 01.04.2012 ఆదివారం, "అఖిల భారత నృత్యోత్సవాల" వేడుకలు

## 31.03.2012 శనివారం ప్రారంభోత్సవ వేడుకలు



ఆంధ్ర మహాసభలో శనివారము 31.03.2012 న సాయత్రం 06.00 గంటలకు నృత్యాభిమానులకు కన్నులపండుగ చేస్తూ "అఖిల భారత నృత్యోత్సవాలు - 2012" అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ది బొంబాయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా మరియు హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో లబ్ధిప్రతిష్ఠులైన ఎందరో నృత్యకళాకారులు దేశ నలుమూలలనుంచి వచ్చి పాల్గొనడం విశేషం. సాయంత్రం 6.00 గంటలకు ఎంతో ఉత్సాహభరితంగా ఓపన్ ఆడిటోరియంలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో తొలుత ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి కె. బాబురావు ఆహూతులకు స్వాగతం పలికారు. అనంతరంము అతిథులు జ్యోతిప్రజ్వలన చేశారు. ఆ తర్వాత గౌసంగారి లక్ష్మీరాజమ్ ప్రార్థనగీతంతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నృత్యశాఖలోని కూచిపూడి విద్యార్థులతో "నృంత్యాంజలి" కార్యక్రమంలో కన్నులపండువగా మొదలైంది. కూచిపూడి, ఆంధ్రనాట్యం, పేరిణి, మోహినీయాట్టం తదితర భారతీయ నాట్యరీతుల సంగమం కళాభిమానులకు అపూర్వ రసానుభూతిని పంచింది. కేరళ ట్రావేంకూర్ రాజకుటుంబానికి చెందిన అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన నర్తకి గోపికా వర్మ ప్రదర్శించిన మోహినీ యాట్టం నృత్యరూపకం ఉత్తర దక్షిణ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా తమ రాజవంశీయుడు రాజుగా సంగీత సాహిత్యాల రాజుగా పేరుపొందిన స్వాతి తిరునాళ్ రచించిన కాశీనగర వర్ణనతో కూడిన భజన్‌కు అధ్భుత నాట్య ప్రదర్శించింది. అంతకుముందు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నృత్యశాఖ అధ్యాపకుడు ప్రముఖ నర్తకుడు భాగవతుల సేతురాం శిష్యురాళ్ళు ప్రదర్శించిన త్యాగరాజ కీర్తన "బ్రోవ భారమా" ధనశ్రీ రాగంలో సాగిన స్వాతి తిరునాళ్ విరచిత తిల్లానా, కూచిపూడి నాట్యశైలిలో రసానుభూతిని పంచింది. ఆంధ్రనాట్య శైలిలో హరిత, పద్మామోహన్ ప్రదర్శించిన ప్రబంధ నృత్యం డా॥ నటరాజ రామకృష్ణ శిష్యబృందం పేరిణి ప్రకాశ్, రంజిత్, రవితేజ, శ్రీధర్, సత్యనారాయణ సింగ్ కలసి అద్భుతంగా లాస్య, తాండవనృత్యాల మేలుకలయికగా రూపొందిన పేరిణి తాండవం అబ్బుర పరచింది. ఢిల్లీకి చెందిన లీనా, పూర్ణిమ జంట కథక్‌నృత్య శైలిలో







అభినయించిన శివ వందనం అంశం పదాభినయానికి పట్టం గట్టింది. అనంతరం ముంబాయికి చెందిన రాధామోహన్ దంపతులు, అహ్మదాబాద్‌కు చెందిన స్మితా శాస్త్రి కూచిపూడి నృత్యాలు అభినయ ప్రధానంగా సాగి ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకున్నాయి. కూచిపూడికి చెందిన డా॥ వేదాంతం రామలింగాశాస్త్రి బృందం ప్రదర్శించిన "నర్తనశాల" నృత్యరూపకం సాంప్రదాయ వైభవానికి హారతులు పట్టింది. ఆ తర్వాత ఏర్పాటైన కూచిపూడి నాట్య రంగంలో 8 దశాబ్దాల కృషిని పండించుకొన్న చింతా సీతారామాంజనేయులకు పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం 50 వేల రూపాయల నగదు, ప్రత్యేక జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో "శ్రీసిద్ధేంద్ర నర్తన" పురస్కారాన్ని ప్రదానం చేశారు.

ముఖ్య అతిథులుగా తణుకు శాసనసభ్యుడు డాక్టర్ కారుమూరి వెంకటనాగేశ్వరరావు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి అనుమాండ్ల భూమయ్య, సినీనటి డాక్టర్ జయసుధ కపూర్, అధ్యక్షులు పోతు రాజారాం, కార్యదర్శి కె. బాబురావు తదితరులు వేదికను అలంకరించారు. ఈ కార్యక్రమానికి బి.వో.టి చైర్మన్ ఎల్.వి.రావు, కార్యదర్శి కె. రమేష్‌బాబు, ఆంధ్రస్కూల్ చైర్మన్ పి.ఆర్.రావు, ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త మేకా పాపారావు, ఆయన సతీమణి శ్రీమతి మేకా రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జయసుధ కపూర్‌కి జీవిత సాఫల్య పురస్కారం

## తెలుగు నేర్చుకోవటంలో సంతృప్తి - జయసుధ






సుప్రసిద్ధ నటి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి జయసుధ కపూర్ ను ఘనంగా సన్మానిస్తూ. ఆమెను "జీవిత సాఫల్య" పురస్కారంతో ఘనంగా సత్కరించారు వేద పండితుల మంత్రోచ్ఛారణలు, అశేషజనుల కరతాళధ్వనుల మధ్య మహాసభ అధ్యక్షులు పోతు రాజారాం గారు ప్రధాన కార్యదర్శి కె.బాబురావు, శ్రీమతి మేక రాజ్యలక్ష్మి పాపారావు గార్లు ఈ పురస్కారాన్ని శ్రీమతి జయసుధ గారికి ప్రాధానం చేశారు. ఈ సందర్భంగా డా॥ జయసుధ మాట్లాడుతూ... జీవిత సాఫల్య పురస్కారం లభించిటాన్ని తాను ప్రత్యేకంగా భావిస్తున్నానని, ముంబయి కోడలిగా ఈ అవార్డును స్వీకరించడానికి చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలుగు నేర్చుకోవటంలో సంతృప్తి ఉంటుందని, తాను ఎంతో కష్టపడి తెలుగు నేర్చుకున్నానని చెప్పారు. తదనంతరం నటి డా॥ జయసుధ శుభహస్తాల మీదుగా మహిళాశాఖ కార్యవర్గ సభ్యులు మొమెంటోలు స్వీకరించారు.

# అఖిల భారత నృత్యోత్సవాల" వేడుకలు - రెండవ రోజు

## 01.04.2012 ఆదివారం ఉదయం జరిగిన వేడుకలు







అఖిల భారత నృత్యోత్సవాలు - 2012 భాగంగా రెండవరోజు కార్యక్ర మాలు మహాసభ ఓపెన్ ఆడిటోరియంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రార్థనాగీతంతో ప్రారంభమయ్యాయి. తొలుత హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ నాట్య కళాకారిణి డాక్టర్ కె. సువర్చలాదేవి చేసిన ఆంధ్రనాట్య ప్రదర్శన ప్రేక్షకులందరినీ ఆకట్టుకుంది. కూచిపూడి, పేరిణి, ఆంధ్రనాట్య ప్రదర్శనలు తెలుగువారి నాట్యకళావైభవానికి అద్దం పట్టాయి. ఆదివారం సెలవు దినమయినప్పటికి ప్రేక్షకులు పెద్దఎత్తున హాజరై నాట్యకళా ప్రదర్శనల్ని తిలకించారు. కూచిపూడి నుంచి వచ్చిన పసుమర్తి కేశవ ప్రసాద్ నేతృత్వంలో అయన శిష్యులు మృత్యుంజయ, సీతాప్రసాద్, కలసి జయ జయ దుర్గే, హంసానందిన రాగంలో తిల్లానా తదితర అంశాల్ని ప్రదర్శించారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన డా॥ కె. సువర్చలాదేవి ఆంధ్రనాట్య శైలిలో ఆలయ, ప్రబంధ నృత్యాంశాలను ప్రదర్శించారు. ఆధ్యాత్మ రామాయణంలోని ఓ కీర్తనకు నృత్యం చేశారు. కూర్చొని అభినయించే విధానమైన లాస్యాభినయం చక్కగ ప్రదర్శించారు. గురువు నటరాజ రామకృష్ణకు ఇష్టమైన ఈ నృత్యాన్ని అద్భుత హస్తముద్రికలతో, ముఖ కవళికలతో అద్భుతంగా అభినయించారు. ఈ సందర్భంగా సంపూర్ణ పరికయ నాయిక పాత్రను ప్రదర్శించారు. నాయిక లక్షణాల్లో నవరసాలు ఒలికించారు. నవజనార్థన పారిజాతంలోని సత్యభామ విరహాన్ని అద్భుతంగా అభినయించారు. కోనసీమలోని సంప్రదాయ నర్తకీమణుల లాస్యాభినయ శైలిని అభినయ పూర్వకంగా వివరించారు. డా॥ నటరాజ రామకృష్ణ రూపకల్పన చేసిన పేరిణి నృత్యాన్ని వరంగల్‌లోని రాణిరుద్రమదేవి పేరిణి కళాకేంద్రానికి చెందిన పేరిణి రంజిత్‌కుమార్ నేతృత్వంలో నరేష్, నవీన్, రాజ్‌కుమార్, సాయిరాహుల్, రవితేజ పద్మశ్రీ అద్భుత రీతిలో ఉధృత గతిలో ప్రదర్శించారు.



తణుకుకు చెందిన బలిజేపల్లి శివానంద్ తమ శిష్యులు క్రాంతి, విజయ్, కార్తిక్‌లతో కలిసి అలమేలు మంగా విలాసం అనే నృత్యరూపకంలో కూచిపూడి పద్ధతిలో అన్నమయ్య శృంగార సంకీర్తనా లహరిని మధుర భక్తి రసభరితంగా ప్రదర్శించారు. అన్నమాచార్య శృంగారకీర్తన నృత్య రూపకంలో మధుర భక్తికి నిదర్శమైన అలిమేలుమంగ విలాసాన్ని ప్రదర్శించారు. అలివేలు మంగగా శివానంద్, శ్రీవేంకటేశ్వరుడిగ క్రాంతి, జయ విజయులుగా విజయ్, కార్తీక్‌లు చేశారు. తిరుమల గిరిలో వెలసిన వైకుంఠాన్ని నృత్య రూపక సాక్షాత్కరింప చేసింది. విశాఖపట్నా నికి చెందిన తల్లీకుమారు లు కళారత్న బాలకొండలరావు, బలి రామబ్రహ్మం కూచి పూడి నృత్యాన్ని అద్భుతంగా అభినయించారు. తల్లీ కుమారులు అద్భుత శృతి,లయ విన్యాసాలతో ప్రేక్షకులను అలరించారు. శ్రీరామ నవమిని పురస్కరించుకుని రాముడి ప్రత్యేకతను చాటే ఓ కీర్తనకు అద్భుతమైన హావ భావాలను పలికించారు.





చక్కటి భావలతో శ్రీరామున్ని, త్యాగరాజులను సంగీత ప్రియుల ముందు సాక్షాత్కరింపచేశారు. బాలబ్రహ్మంతో కలిసి త్యాగరాజస్వామి రచించిన 'ఎందరో మహానుభావులు' కీర్తనకు నృత్యకల్పన చేసి అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల కరతాళధ్వనులందుకున్నారు. ఈ అంశంలో బాల కొండలరావు చూపిన పద, ఆంగికాభినయ ప్రావీణ్యం పలువురి ప్రశంసలందుకుంది. ముంబయి కూచిపూడి కళాకేంద్ర పక్షాన మహంకాళి రామచంద్రమూర్తి శిష్యులు శివాష్టకం, "పలుకు నేలతల్లి" అంశాలతో అలరించారు. పద్మావతి, త్యాగరాజ ఆలాపన చేయగా శిష్యబృందం కూచిపూడి నృత్యం ఎంతో ఆకట్టుకుంది. ఈ కీర్తనకు సత్యా శ్రీనివాసన్, అపర్ణరావు ప్రదర్శించిన నృత్యకౌశలం ప్రేక్షకుల్ని అబ్బురపరిచింది. అనంతరం జరిగిన సభలో మహాసభ అధ్యక్షులు పోతు రాజారాం, ప్రధాన కార్యదర్శి కె. బాబురావు, ట్రస్టుబోర్డు అధ్యక్షులు ఎల్.వి.రావు, కార్యదర్శి కె. రమేష్‌బాబు, మహిళాశాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య కె.యాదగిరి, నృత్యశాఖ అధ్యక్షులు డా॥ అలేఖ్య పుంజాల, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు అచార్య అనుమాండ్ల భూమయ్య కళాకారులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.



## నృత్యోత్సవాల ముగింపు వేడుకలు




అఖిల భారత నృత్యోత్సవాలు - 2012 లో భాగంగా రెండోరోజు 1.4.2012 ముగింపు వేడుక ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. సా॥ ఆరు గంటలకు ప్రారంభమైన కార్యక్రమంలో శ్రీ సిద్ధేంద్రయోగి కళాపీఠానికి చెందిన డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి బృందం సమర్పించిన నృత్యరూపకం ప్రేక్షకులకు కన్నులవిందు చేసింది. కాగా ముగింపు సమావేశంలో అలనాటి ప్రముఖ సినీ నటులు ప్రభ రమేష్ (చెన్నై), మంజు భార్గవి (బెంగుళూరు),రూపిణి (ముంబై), హైదరాబాద్‌కు చెందిన సంగీతనాటక పురస్కార గ్రహీత, అభినయ తపస్విని డాక్టర్ అలేఖ్య పుంజాలు తన అద్భుతమైన నృత్యకళాప్రదర్శనతో ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. చివరి రోజు అటు తెలుగు చిత్రసీమను, ఇటు కూచిపూడి నాట్యకళా రంగాన్ని సుసంపన్నం చేస్తున్న నటీమణులు చేసిన వైవిధ్యభరితమైన శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహాసభ ప్రాంగణంలో ఆదివారం రోజంతా జరిగిన ఈ నృత్యోత్సవాలకు నగర నలు మూలల నుండి కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆద్యంతం ప్రదర్శనల్ని ఆద్యంతం తిలకించి ముగ్ధులైనారు. కూచిపూడి శ్రీ సిద్ధేంద్రయోగి కళాపీఠానికి చెందిన డా॥ వేదాంతం రామలింగశాస్త్రి బృందం ప్రదర్శించిన "నర్తనశాల" కూచిపూడి నృత్యరూపకం నవరసభరితంగా సాగింది. ప్రముఖ సినీనటి, నర్తకి మంజుభార్గవి 'జగదానంద కారక' అనే త్యాగరాజ కీర్తనకు చేసిన నృత్యాభినయం అద్భుతంగా సాగింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నృత్యశాఖఅధ్యక్షులు ప్రముఖ నర్తకి డా॥ అలేఖ్య పుంజాల అన్నమాచార్య కీర్తనకు అనుగుణంగా సమర్పించిన సాత్వికాభినయ



ప్రధానమైన నర్తనం నవ్యతను చాటింది. లక్స్ వ్యాపారప్రకటనలద్వారా అశేషాంధ్రులకు చిరపరిచితురాలైన 'రూపిణి' పురందరదాసు కృతికి నృత్య కల్పన చేసి తన కుమార్తె అనీషాతో కలసి ప్రదర్శించిన అంశం అకట్టుకుంది. నిజామాబాద్‌కు చెందిన దేవులపల్లి ప్రశాంత్ బృందం ఆంధ్రనాట్య శైలిలో ప్రదర్శించిన 'నవజనార్దన పారిజాతం' ప్రాచీన సాంప్రదాయాన్ని ప్రతిబింబించింది. అనంతరం జరిగిన ముగింపోత్సవంలో ఆంధ్రమహాసభ కార్యవర్గం మరియు ప్రముఖ సినీనటుడు డా॥ రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారులను సత్కరించారు. సత్కారసభలో మహాసభ అధ్యక్షులు పోతు రాజారాం, ప్రధాన కార్యదర్శి కె. బాబురావు, ట్రస్టుబోర్డు ఆధ్యక్షులు ఎల్.వి.రావు, కార్యదర్శి కె. రమేష్‌బాబు, ట్రస్టుబోర్డు సభ్యులు డా॥ వి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కె. భాస్కర్ రెడ్డి, గట్టు నర్సయ్య,ఉపాధ్యక్షులు (సంస్కృతికశాఖ విభాగం) నడిమెట్ల యెల్లప్ప, సాహిత్య విభాగ ఉపాధ్యక్షులు, రాపెల్లి పరమేశ్వర్, సంయుక్త కార్యదర్శి, శ్రీమతి రాధామోహన్, సాంస్కృతిక విభాగం సంయుక్త కార్యదర్శి, గుంటుక పరుశురాం,సాహిత్య విభాగ సంయు క్త కార్యదర్శి,కోశాధికారి గజం సుదర్శన్, మహిళాశాఖ అధ్యక్షు రాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత, కార్యవర్గ సభ్యులు ఎక్కల్‌దేవి కైలస్ , మంతెన రమేష్, వాసాల శ్రీహరి (వంశీ), ఐడుగు విశ్వనాథ్, అల్లెసత్యనారాయణ, తాళ్ల నరేష్, జి. గంగరాజం, వేముల మనోహర్, ద్యావరశెట్టి గంగాదర్, కొంకల థామస్‌రెడ్డి, తాటికొండ మోతీరాం మరియు మహిళాశాఖ కార్యవర్గ సభ్యులదంరూ సుప్రసిద్ద సినీ హాస్యనటుడు డా॥ రాజేంద్ర ప్రసాద్ శుభహ స్తాల మీదుగా మొమెంటోలు స్వీకరించారు అలాగే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యం ఉపాధ్యక్షు లు ఆచార్య కె.యాదగిరి, నృత్యశాఖ అధ్యక్షులు డా॥ అలేఖ్య పుంజాల తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు అచార్య అనుమాండ్ల భూమయ్య, కళాకారులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. తదనందరం ఈ రెండ్రోజుల కార్యక్రమాన్ని విజయవంతం గావించుటకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కార్యదర్శి కె. బాబురావు ధన్యవాదాలు తెలియజేశారు








# రాజేంద్రుడికి 'కిరీటం'



ఆంధ్రమహాసభలో నృత్యోత్సవాల ముగింపు వేడుకలకు విచ్చేసిన కిక్కిరిసిన జన సమూహాన్ని చూస్తూ 'ఇంతమంది తెలుగువారి మధ్య శ్రీరామనవమి రోజున జీవిత సాఫల్య అవార్డును పొందడం నిజంగా నా అదృష్టం... ఈ రోజు నిజంగా భద్రాద్రి రాముని సన్నిధిలో ఉన్నట్లుంది నాకు..' అని ప్రముఖ హాస్యనటుడు రాజేంద్రప్రసాద్ సత్కార కార్యక్రమంలో ప్రసంగించారు. గత ఇరవై ఐదేళ్ళుగా సినీ పరిశ్రమద్వార తెలుగు తెరకు సేవలందించిన డా॥ రాజేంద్ర ప్రసాద్‌ను ఆంధ్రమహాసభ "జీవిత సాఫల్యం" పురస్కారన్ని అందజేసింది. ఇందులో భాగంగా వారికి మొమెంటో, సన్మాన పత్రం ప్రధానం చేశారు. ది బొంబాయి ఆంధ్రమహాసభ అండ్ జింఖానా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన నృత్యోత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. ఈ అవార్డు పొందిన అనంతరం తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. 25 ఏళ్లుగా అశేషాంధ్రుల్ని నవ్విస్తూ సినిమాల్లో నటిస్తున్న తనకు మరో పాతికేళ్లపాటు అందరినీ నవ్వించే శక్తి ప్రసాదించమని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. భావోద్వేగంగా సాగిన ఉపన్యాసంతో పాటు వివిధ ప్రాంత ప్రజల భాషను అనుకరించి అందరిని నవ్వించారు. కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య యాదగిరి, మాజీ ఉపకులపతి భూమయ్య, ముంబయిలో ఉంటున్న ప్రముఖ పారిశ్రామికవేత్త మేక పాపారావు దంపతులు, మహాసభ ధర్మకర్తల మండలి చైర్మెన్ ఎల్.వి.రావు, కార్యదర్శి రమేష్‌బాబు, అధ్యక్షులు పోతు రాజారాం, ప్రదాన కార్యదర్శి కె. బాబురావు, మహిళా శాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత తదితరులు పాల్గొన్నారు.



## తేది 24-04-2012, మంగళవారం, "ఆధ్యాత్మికం - అక్షయతృతీయ" వేడుకలు



ఆంధ్రమహాసభ మహిళాశాఖ ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా తేది 24.04.2012 మంగళవారం మాధ్యహ్నాం 3 గంటల నుండి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమములు ఎంతో ఘనంగా జరిగాయి. ముందుగా లలితా దేవిని "శాకాంబరి" గా వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో వి. సుజాతామూర్తి గారు ఎంతో చక్కగా అలంకరించి, షోడషోపచారాలతో పూజలు నిర్వహించారు. తదుపరి ఘాట్‌కోపర్ గ్రూపు శ్రీమతి దుర్గదేవి ఆధ్వర్యంలో "సౌందర్య లహరి" ఎంతో శ్రావ్యంగ, చక్కగా ఆలపించారు. తదుపరి "లలితా సహస్ర నామం, హనుమాన్ చాలీసా" పారాయణలతో కార్యక్రమానికి వచ్చిన మహిళలు అందరూ పాల్గొని ఆధ్యాద్మిక వాతావం



ణం నిర్మించారు. తదుపరి శ్రీమతి సుజాతా మూర్తిగారు మహిళలందరితో కలిసి వినూత్నమైన "నవరత్న హారతి"ని అమ్మావారికి సమర్పించారు. మహిళాశాఖ అధ్యక్షులు పొన్నూరి భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత, శ్రీమతి సుజాతా మూర్తిగారిని, శ్రీమతి దుర్గ గారిని శాలువా, పుష్పగుచ్ఛం, కానుకలతో ఘనంగా సత్కరించారు. మహిళాశాఖ కార్యవర్గం, కార్యక్రమానికి వచ్చిన అందరికీ ప్రసాదాలు, చిరుకానుకనలు ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఎంతో చక్కగా, వినూత్న రీతిలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మహిళలందరూ ప్రశంశించారు.

## తేది 14-05-2012, సోమవారం, "మాతృదినోత్సవ" వేడుకలు



ఆంధ్రమహాసభ మహిళాశాఖ వారు తేది 14.05.2012 సోమవారం మధ్యాహ్నాం 3 గంటల నుండి "మదర్స్ డే" వేడుకలు ఎంతో చక్కగా నిర్వహించా రు. ముందుగా కార్యక్రమానికి వచ్చిన "మాతృమూర్తు"లందరికీ కార్యదర్శి సోమల్ లత స్వాగతం చెప్పారు. ఆ తరువాత కొందరు మహిళలు "అమ్మ" మీద పాటలు పాడారు. మరికొందరు మహిళలు అమ్మను గురించి ఎంతో చక్కగా కవితలు, ప్రసంగాలు చేశారు. వీరందరికీ చిన్న బహుమతులు ఇచ్చారు. ఆ తరువాత మహిళాశాఖ వారు "ఊరగాయల" తయారీ పోటీలు పెట్టగా, 24 మంది మహిళలు రకరకాల వూరగాయలు తెచ్చి ఇందులో పాల్గొన్నారు. ఇందులో అందరికంటే రుచికరమైన ఊర గాయలు తెచ్చిన కె. రత్నకుమారి, భోగ జ్యోతి, పుష్పావతిగార్లు బహుమతులు గెల్చుకున్నారు. ఎంతో ఉత్సాహంగా కష్టపడి వూరగాయలు తెచ్చి ఇందులో పాల్గొన్న వారందరికీ కూడ చిన్న కానుకలు ఇచ్చారు. తరువాత 60 సంవత్సరాలు నిండిన మహిళలను "మదర్స్ డే" సందర్భంగా కానుకలు ఇచ్చారు. ఆ తర్వాత జరిగిన అంతాక్షరి, హౌసీ ఆటలలో మహిళలు, అందరూ ఎంతో సంతోషంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలిచిన వారికి బహుమతలు అందజేయబడ్డాయి. అంతాక్షరిలో చివరివరకు నిల్చిన పి.పద్మ, బి. లలిత, ఎస్. జ్యోతిలకు బహుమతులు పొందారు. తరువాత అందరూ ఫలహారాలు స్వీకరించి ప్రోగ్రాంను మెచ్చుకున్నారు. ఇంకా మహిళాశాఖవారు 12వ తేదీ ఉదయం పోదార్ హాస్పిటల్ (వర్లీ)లో స్త్రీరోగులకు, ఇంకా కొత్తగా తల్లులయిన వారికి పండ్లు, బిస్కెటు పాకెట్లును ఉచితంగా పంచిపెట్టారు. ఈ విధంగా 'మదర్స్ డే'ను ఎంతో ఘనంగా నిర్వహించిన మహిళశాఖ కార్యవర్గాన్ని అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లతలను ప్రశంశించారు.

# తేది 18-05-2012, శుక్రవారం "12 గంటల నిర్విరామ - సంగీత భారతీయం"



దీ బొంబాయి ఆంధ్రమహాసభ ఆధ్వర్యంలో తేది 18.05.2012 శుక్రవారం "12 గంటల నిర్విరామ - సంగీత భారతీయం" పేరుతో నిర్వహించిన సంగీత విభావరిని ఆహూతులు అద్భుతం..! అపూర్వం! అంటూ కొనియాడారు. ప్రభాదేవిలోని రవీంద్ర నాట్యమందిర్‌లో శుక్రవారం మహాసభ నిర్వహించిన ఈ విభావరి శ్రోతలను 12 గంటలపాటు నిర్విరామంగా ఆకట్టుకుంది. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం రాత్రి 9.30 గంటల వరకు ఏకధాటిగా సాగింది. 12 మంది సంగీత దర్శకులు స్వరపర్చిన, 12 మంది ప్రఖ్యాత గాయనీకాయకులు గానం చేసిన తెలుగు, హిందీ పాటలతో మనీషా కల్చరల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు బాపుశాస్త్రి బృందం ముంబైవాసులను సంగీత సాగరంలో ఓలలాడించింది.



తొలుత ఈ కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త మేక పాపారావు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహాసభ అధ్యక్షులు పోతు రాజారాం, ప్రధాన కార్యదర్శి కె. బాబురావు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. మొదట ఈ కార్యక్రమాన్ని ప్రముఖ గాయకుడు పాడిన 'గణనాయకాయ గణాధ్యక్షా ధీమహీ...' అనే భక్తి గీతంతో ప్రారంభించారు. మేజర్ చంద్రకాంత్ చిత్రంలోని 'పుణ్యభూమి నాదేశం నమో నమామి...' లాంటి పాటలతో శ్రోతలను బాపుశాస్త్రి బృంధం ఊర్రూతలుగించారు. అప్పుడే భక్తిసాగరంలో ఓలలాడిస్తూ మరుక్షణమే హుషారెత్తించే పాటలతో హాజరైన ప్రేక్షకజన సాగరంతో స్టెప్పులేయించారు. పాత, కొత్త పాటల కలయిగా సాగిన ఈ కార్యక్రమం అన్ని వర్గాల శ్రోతల్ని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బాపుశాస్త్రి మాట్లాడుతూ.. గ్లోబల్ రికార్డు సాధించేందుకు నాలుగు నెలల పాటు కష్టపడి సాధన చేసినట్లు పేర్కొన్నారు. ఇండియా బుక్ రికార్ట్స్ ప్రతినిధి డాక్టరు వెంకట నరసింహాచారి న్యాయమూర్తిగా వ్యవహరించారు. వెంకటచారి మాట్లాడుతూ... గ్లోబల్ వరల్డ్ రికార్డు నమోదుకు 80 శాతం కార్యక్రమం చక్కగా ఉంటే నమోదు చేయొచ్చని, కొద్దిపాటి లోపాలు ఉన్నా 12 గంటలు నిర్విరామంగా 85 శాతం సాధించినట్లు పేర్కొన్నారు.











ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలశాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. గ్లోబల్ వరల్డ్ రికార్డులో నమోదు కోసం గాయకులు చేస్తున్న ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు. కాగా వీరు సాధించిన ఘనత ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కిందని ఆ సంస్థ ప్రతినిధి నరసింహాచారి ప్రకటించారు. బాపుశాస్త్రికి సహకారంగా ఫణి, వంశీ, అసద్, గీతా మాధురి, శామిలి, శ్రీదేవి, దివ్యమాలికా, లక్ష్మీమేఘనా, సాయిరమ్యా, ధ్రువ గాన సహకారాన్ని అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మంత్రి శ్రీధర్ బాబును భారీ పూలమాల, శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. శ్రీధర్ బాబు మాతృమూర్తి జయశ్రీ, గాయకులను వ్యాఖ్యతగా వ్యవహరించిన పద్మినిని శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. అద్యంత ఉల్లాసంగా సాగిన కార్యక్రమంలో మహాసభ అధ్యక్షులు పోతు రాజారాం, ప్రధాన కార్యదర్శ కె. బాబురావు, ట్రస్టు చైర్మన్ ఎల్.వి.రావు, ట్రస్టు సభ్యులు టి. భూమేశ్వర్, డా॥ వి.చంద్రశేఖర్, పరిపాలనశాఖ ఉపాధ్యక్షులు కె. భాస్కరరెడ్డి, సంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య, లిటరరి & జింఖానా ఉపాధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప, మహిళాశాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి సమస్యలు పరిష్కరిస్తా - శ్రీధర్‌బాబు

గాయకుల ప్రోత్సాహానికి ది బొంబాయి ఆంధ్రమహాసభ చేస్తున్న కృషి అభినందనీయమని ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు కొనియాడారు. ఆంధ్రమహాసభ అధ్వర్యంలో ప్రభాదేవిలో జరిగిన 'సంగీత భారతీయం' సాంస్కృతిక కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం ఈ-సేవ కేంద్రం ఆంధ్ర మహాసభ నుంచి మరోచోటకు తరలించడానికి గల కారణాలు తనకు తెలియవని, ముఖ్యమంత్రి కిరణ్ కూమార్ రెడ్డి, తితిదే ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నగరంలో నివాసముంటున్న నిజామాబాద్ వాసుల రైలు సమస్యను పరిష్కరించేందుకు ఎంపీ మధుయాష్కీ గౌడ్‌తో మాట్లాడతానని, అవసరమైతే ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రవాసాంధ్రుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలనే అంశాన్ని అప్పటి సీఎం వై.ఎస్.రాజశేఖర రెడ్డి, మాజీ సీఎం కె. రోశయ్య దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రవాసాంధ్రులే పేరు ప్రఖ్యాతులు సాధించి పెడుతున్నట్లు ప్రశంసించారు. ఈ సందర్భంగా మహాసభ అధ్యక్షులు పోతు రాజారాం మాట్లాడుతు తితిదే ఈ కౌంటర్‌ను తిరిగి ప్రారంభించేలా మంత్రి శ్రీధర్‌బాబు చొరవ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ముంబయిలో తెలుగువారి ప్రధాన సంస్థ ఆంధ్రమహాసభ నుంచి తితిదే ఈ కౌంటర్‌ను తొలగించడం సరికాదన్నారు. దీంతో తెలుగువారికి ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. తమ సంస్థ ఆవరణలో సదరు కౌంటర్ ఉచిత గది సౌకర్యం కల్పిస్తే వారు రూ. 5.50 లక్షలు అద్దె చెల్లిస్తూ మరో చోటుకు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర నుంచి నగరానికి వచ్చే ప్రతి ఒక్కర్ని దేవుడిలా చూస్తామని, ఆ దేవుళ్లే తెలుగు వారి సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ప్రధాన కార్యదర్శి కె.బాబురావు మాట్లాడుతూ... తిరుపతి వేంకటేశ్వరస్వామి ఈటికెట్ కౌంటర్‌ను తెలుగువారి సంస్థ నుంచి తొలగించడం బాధాకరమన్నారు. దాదర్‌లోని తమ సంస్థ ఆవరణలో





కౌంటర్ ఉంటే అది నగరంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు. ఈ విషయమై గతంలో సంబంధిత మంత్రిత్వశాఖ అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు టీటీడీ ఈ కౌంటర్ తిరిగి ప్రారంభించేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తూ విషయాన్ని తితిదే ఛైర్మన్ కనుమూరి బాపిరాజు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. అలాగే నిజామాబాద్ మార్గంలో మరో రైలును ప్రారంభించ దానికి ప్రయత్నించాలని మహాసభ అధ్యక్షులు పోతు రాజారాం మంత్రిని కోరారు. ముఖ్యంగా ప్రస్తుతం నడుస్తున్న దేవగిరి ఎక్స్‌ప్రెస్ రైలు ఎప్పుడూ రద్దీగా ఉండడంతో నిజామాబాద్ వైపు వెళ్లే తెలుగు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. దీంతో ఈ మార్గంలో మరో రైలును నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఈ విషయాన్ని తాను నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడు మధుయాష్కీ గౌడ్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామి ఇచ్చారు, కొత్త రైలు వేసేందుకు వీలుకానిపక్షంలో సికింద్రాబాద్ నుంచి మన్మాడ్ వరకు నడుస్తున్న అజంతా ఎక్స్‌ప్రెస్ రైలును ముంబై వరకు పొడిగించాలని ఇందుకోసం మంత్రి చొరవ చూపాలని అలాగే తితిదే ఈ–సేవ కేంద్రాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని కొరుతూ మహాసభ తరపున మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం సమర్పించారు.

## తేది 26 & 27-03-2012, శని, ఆదివారాలు, "వాలీబాల్ ఆటల పోటీలు - 2012"




శనివారము 26.05.2012 న ఉదయం 8.30 గంటలకు ఆంధ్ర మహాసభ ఆవరణలో అండర్ 18 బోయ్స్ వాలీబాల్ ఆటల పోటీలు మొదలైనవి. ముఖ్య అతిథి శ్రీ పి.ఆర్.రావు, ఆంధ్ర ఎడ్యుకేషన్ హైస్కూల్ & జూనియర్ కాలేజ్ అధ్యక్షులు ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో అధ్యక్షులు శ్రీ పోతు రాజారాం, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. బాబురావు, లిటరరి & జింఖానా ఉపాధ్యక్షులు శ్రీ నడిమెట్ల యెల్లప్ప, టోర్నమెంట్ కోర్డినేటర్ శ్రీ ఎన్. వెణుగోపాలరావు, ముంబయి సిటి డిస్ట్రిక్ వాలీబాల్ జాయింట్ సెక్రెటరి, శ్రీ రఫిక్ మరియు మల్లికార్జున్ రావ్, సోషియల్ అక్టివిస్టులు, శ్రీ పి.ఆర్ సావంత్ మరియు ట్రూప్ రిఫరిస్ ఆఫ్ ఎమ్.సి.డి.ఎ. వారందరి సహాయ సహకారాలతో ఈ పోటీలు నిర్విఘ్నంగా మహాసభ నిర్వహించింది. ఇట్టి టోర్నమెంట్‌లో 12 జట్ల ఎంట్రీలు నమోదైనవి. మొదట ఫోనిక్స్ స్పోర్ట్స్ మరియు పార్లే తిలక్ టీమ్ మధ్యన టోర్నమెంట్ మొలైంది.



రెండు రోజులుగా నిర్వహించిన ఈ వాలీబాల్ పోటీలు ఆదివారము 27.05.2012 సాయంత్రం 5.00 గంటలకు ముగిసాయి. హెూరాహెూరీగా సాగిన ఫైనల్ పోటీలలో మొదటి విన్నర్ ఎమ్.ఎచ్.ఆర్. వాలీబాల్ అసోసియేషన్, రెండవ విన్నర్ ఫినిక్స్ స్పోర్ట్స్ క్లబ్ మరియు మూడవ విన్నర్ విక్టరి క్లబ్





గెలుపొందారు. బెస్ట్ లిఫ్టర్‌గా సురేష్ దుబే (ఎమ్.ఎచ్.ఆర్.), బెస్ట్ స్మాషర్ ప్రశంత్ కొక్కుల (ఫినిక్స్ స్పోర్ట్స్ క్లబ్) గా ఎన్నుకోబడ్డారు. ఆటల పోటీల అనంతరం సాయంత్రం నిర్వహించిన సభాకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ శ్రీ హేమంత్ డోకే, గౌరవ అతిథిగా ఆంధ్ర ఎడ్యుకేషన్ హైస్కూల్ & జూనియర్ కాలేజ్ అధ్యక్షులు శ్రీ పి.ఆర్.రావు, అధ్యక్షులు శ్రీ పోతు రాజారాం గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. బాబురావుగారు, టోర్నమెంట్ కోర్డినేటర్ శ్రీ ఎన్. వెణుగోపాలరావు, మహిళాశాఖ ఆధ్యక్షురాలు శ్రీమతి పొన్నూరి భారతలక్ష్మి గారు వేదికనలంకరించారు. వీరి శుభహస్తాల మీదుగా గెలిచిన జట్లకు మరియు ఇతరులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని లిటరరీ & జింఖానా ఉపాధ్యక్షులు శ్రీ నడిమెట్ల యెల్లప్ప నిర్వహించారు. సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య, కోశాధికారి శ్రీ గజం సుదర్శన్, మహిళాశాఖ ప్రధానకార్యదర్శి శ్రీమతి సోమల్ లత, మహిళాశాఖ సభ్యులు శ్రీమతి దేవిరావు, శ్రీమతి వై. లత గారు పాల్గొన్నారు అలాగే ముంబయి సిటి డిస్టిక్ వాలీబాల్ జాయింట్ సెక్రెటరి, ట్రూప్ రిఫరీస్ శ్రీ రఫిక్ మరియు మల్లికార్జున్ రావ్, సోషియల్ అక్టివిస్ట్‌లు, శ్రీ పి.ఆర్ సావంత్ మరియు ట్రూప్ రిఫరిస్ ఆఫ్ ఎమ్.సి.డి.ఎ. వారందరి సహాయసహకారాలతో ఈ పోటీలు నిర్విఘ్నంగా మహాసభ నిర్వహించింది. చివరిగా పరిపాలనశాఖ ఉపకార్యదర్శి శ్రీ రాపెల్లి పరమేశ్వర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.




# Abhinaya College of Dance & Music

**(Registered by Govt. of Maharashtra, Regd. No. 265)**



Affliated to Telugu University of Hyderabad



Guru Shri. Mohan & Guru Smt. Radha Mohan
Directors

## BHARATNATYAM DANCE CLASSES,

### KUCHIPUDI DANCE CLASSES & CARNATIC MUSIC

**Diploma, MA and PG Courses**

**Tel.: 022 - 28347460 Mob.: 9757124466**

Advt.

**Venue Branches**

Andheri (E) : Green Field Society, A 3/16, 1st Floor, J.V. Link Road, Andheri (E), Mumbai - 400 093
Vashi : Telugu Kala Samithi, Sector - 9/A, Vashi, Navi Mumbai
Bandra (W) : Sea View Bldg. No. 23/11, K.C. Marg, Bandra Reclamation, Bandra (W) - 50

# Free VOLLEY BALL & BADMINTON COACHING

**Conducted**


On Saturday & Sundays
at 6 am to 8 am &
5 pm to 7 pm





: Contact :
022 - 24144377 / 24144388

# Free Yoga Classes





Conducted by

**Sri Ambica Yog Kutir, Thane**

At Andhra Mahasabha & Gymkhana

New Batches Started

Contact:

022-24144377 / 88

98216 28636 / 98701 06924 /
98927 30164


# మహిళా దర్పణం

## మనవి

గత ప్రతీ మహిళాదర్పణంలో వంటలు మహిళల ఆరోగ్యసూత్రాలు మహిళలపై ప్రత్యేక వ్యాసాలు ప్రచురిస్తున్నాము.

ఇహ నుండి మహిళల సృజనాత్మకతకు పదును పెట్టాలనే సదుద్దేశ్యంతో, మహిళలురాసి పంపిన వ్యాసాలు, వంట వార్పుల వేశేషాలు, మహిళా సమస్యలపై చర్చనీయాం శాలైన విషయాలు మొదలగు వాటినే ప్రచురించాలను కుంటున్నాము.

మహిళాదర్పణం పేరుతో మేమే ఆర్టికల్స్ రాయడం సమంజసంగా అనిపించనందున ఆ అవకాశాన్ని మహిళలకే వదిలేస్తున్నాం. వేరే శీర్షికలకై మీరు ఏం రాసినా అభ్యంతరం లేదు కానీ, మహిళా దర్పణానికి మాత్రం మహిళలకు సంబంధించిన అంశాలను మహిళలే రాయాలి. షాపింగ్, కుకింగ్, ఎదిగే ఆడపిల్లలు, పెండ్లి సమస్యలు, ఆరోగ్య సమస్యలు ముగ్గులు, అల్లికలు సమకాలీన సమాజంలో మహిళల పాత్ర, కుటుంబంలో మరియు సంసారంలో మహిళా ఇబ్బందులు, పరిష్కారాలు, సూచనలు ఇలా నిత్యజీవితంలో జరిగే ఏవైనా అంశాలు రాయవచ్చు.

మీ కలానికి పదునుపెట్టే ఈ అవకాశాన్ని అందుకోండి..! రేపటి గొప్ప రచయిత్రి మీలో దాగి ఉండొచ్చు ! అన్వేషించండి!!

సంపాదకుడు

# Tribute సంతాపం




**Smt. Jayalaxmi Sharma**
Special Invitee - BAMS
LL - 933

Paying Homage to the departed soul
with profound grieff and sarrow
we deeply mourn the sad
demises of our members

ఆంధ్రమహాసభలో జీవిత సభ్యులుగా యుంటూ ఇటీవలే స్వర్గస్థులైన
**శ్రీమతి జయలక్ష్మి శర్మ మరియు శ్రీ వంగ లక్ష్మినారాయణ అంజయ్య**
గార్ల ఆత్మలకు శాంతిని, వారి కుటుంబ సభ్యులకు
ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ,
ఆంధ్రమహాసభ ప్రగాఢ సంతాపాన్ని
తెలియ చేస్తుంది



**Sri. Vanga Laxminarayana Anjayya**
Member - BAMS
LG - 1313







# నటులే నాయకులైన వేళ...

"సినిమాను తక్కువగ అంచనా వేయకండి, సినీస్రష్టలు ఏదోఒకనాడు మానవజాతికి శాసన కర్తలు అవుతారు" అని ఏనాడో జార్జి బెర్నార్డ్ షా జోస్యం చెప్పాడు.

నావృషీ కుర్మతే కావ్యం ! ఋషి కనుకనే బెర్నార్డ్ షా ఎన్నో కావ్యాలు సృష్టించడంతోపాటు, భవిష్యత్తులో జరుగబోయేదాన్ని కూడ ముందుగానే దర్శించగలిగారు. మొదట తమిళ చిత్ర పరిశ్రమ తర్వాత తెలుగు సినీరంగం తమ తమ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులను అందించి బెర్నార్డ్ షా పలుకుల్ని నిజం చేశాయి. ప్రపంచాన్ని శాశించే అమెరికా దేశానికి ఒకనాటి అధ్యక్షుడైన రోనాల్డ్ రీగన్ కూడా ఒకప్పుడు సినీనటుడే. ధక్షిణాదిలో ముఖ్యమంత్రులైన సినీనటులు యంజిఆర్, ఎన్టీఆర్ ఇద్దరూ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాత్రలతోనే సినీరంగ ప్రవేశం చేయడం యాదృచ్ఛికమైనా, వారు ఫిలింఫీల్డ్‌లో పొందిన పేరుతో రాష్ట్రాధినేతలు కావడం గమనించదగ్గ విషయం. అలాగే మహిళల్లో తెలుగుతెరపై తన అద్భుత నటనతో వెలుగులు జిమ్మిన జయలలిత కూడా మూడు పర్యాయాలు తమిళనాడుకు ముఖ్యమంత్రి అయింది. అవిఅలా ఉంచితే శాసనసభ, శాసన మండలి, రాజ్యసభ, లోక్‌సభల్లో కూడా సభ్యులుగా ఎన్నికై ఓ వెల్గు వెల్గిన కృష్ణంరాజు, జయప్రధ, జయసుధ, విజయశాంతి, కృష్ణ, కోట, చిరంజీవి మున్నగువారు కూడా తెలుగు చిత్ర సీమలో వెల్గిన నటులు, నటీమణులే. ఇక హిందీ ఫీల్డ్ విషయం చెప్పనక్కర్లేదు అక్కడ సినీరంగానికి రాజకీయలకీ ఏనాటినుండో అనుబంధముంది అదో ప్రవాహంలా నేటికి సాగుతూ నేయుంది. ఏది ఏమైనా ఇతర ప్రాంతాల్లో నాయకులైన నటులు ఎంత ప్రజాసేవ చేశారో తెలీదు కానీ ఎన్టిర్ యుగం మాత్రం రాష్ట్ర రాజకీయాల్లోనూ ప్రజాజీవనంలో మార్పు తెచ్చిందనేది నగ్నసత్యం.

– థామస్ రెడ్డి

# ముంబైలో ఘంటసాల



1945 జూన్‌లో విడుదలయైన 'స్వర్గసీమ' చిత్రంలో "ఓ నారాజా! ఓహెూ నా రాజా" పాటలో కోరస్ సింగర్‌గా ఘంటసాల వెంకటేశ్వర రావు చిత్రసీమలో తొలిసారి ప్లేబాక్ సింగర్‌గా పరిచయమయ్యాడు (కానీ అందరికి తెలిసింది మాత్రం "కీలుగుర్రం"తోనే). ఈ పాట పాడినందుకు గాను ఆ చిత్రనిర్మాత దర్శకుడు బి.ఎన్.రెడ్డి చేతుల మీదుగా రూ॥ 110/– తొలి పారితోషికం అందుకొన్నారాయన.

పదివేల పాటల్లో జీవించిన ఘంటసాల కేవలం గానగంధర్వుడే గాకే 'శ్రీవెంకటేశ్వర మహాత్యం (1960)', 'శ్రీ సీతారామ జననం', 'త్యాగయ్య' చిత్రాల్లో వేర్వేరు పాత్రల్లో నటుడిగా మనకు తెరపై కూడా దర్శనమిస్తాడనే విషయం చాలా మందికి తెలీదు. ఇక్కడ అసలు విషయానికొస్తే1971లో విడుదలైన 'జీవిత చక్రం' సినిమాకు సంగీతం అందించినవారు శంకర్ జైకిషన్‌లు. హిందీ సంగీత దర్శకులైన వీరికి ఇది తొలి తెలుగు చిత్రం. ఈ చిత్రదర్శకుడు సి.యస్. రావు ఈ చిత్రానికి పాటలు ముంబాయిలో రికార్డింగ్ చేయదలచి ఘంటసాల గారిని ముంబాయికి తీసుకవచ్చారు. మన ఘంటసాలను ఖద్దరు దోవతి – చొక్కలో చూసిన ఇక్కడి వారు "ఈయన ఏం పాడ గలడు?" అని పెదవి విరిచారట. అయితే మన ఘంటసాల తన గళం విప్పేసరికి అక్కడున్న స్పీకర్లు వైబ్రేషన్‌తో దద్దరిల్లగా పెదవి విరచిన వారే ఆశ్చర్యపోయి ప్రశంశల జల్లులు కురిపించారట చూశారా! వ్యక్తినిచూసి శక్తిని అంచనా వేయరాదని పెద్దలన్నది ఇందుకే. తెలుగులో ఘంటసాల వేంకటేశ్వరరావు 1922 డిశంబరు 4న కృష్ణా జిల్లా, గుడివాడ తాలుకా చౌటుపల్లిలో జన్మించి, పదివేలు సినిమా పాటలుపాడి భారతప్రభుత్వంచే 'పద్మశ్రీ' పురస్కారం పొంది అశేషాంధ్ర జనాల మనోఫలకంపై చెరగని ముద్రవేసి చివరిగా 1975లో విడుదలయైన 'యశోద కృష్ణ' అనే చిత్రంలో "చక్కని వాడే భలే టక్కరివాడే" అనే పాటతో 1974లో చిత్రసీమకే గాక ఈలోకానికే దూరమై కన్పించని లోకాలకు వెళ్లిపోయాడా గానగంధర్వుడు.



– థామస్ రెడ్డి




# ఆ 'మాహెర్చీ సాడీ'

## తొలుత కట్టింది తెలుగు బిడ్డే!




యావత్ మహారాష్ట్రలో పండితుల్నైనా పామరుల్నైనా ఆ కంటనీరు ఈ కంట తెప్పించి, మరాఠీ చిత్రసీమలో నాటికీ నేటికీ సంచలనాత్మక చిత్రంగా వెల్గొందుతున్న చిత్రం "మహెర్చీ సాడీ" (1993). కథా చిత్రీకరణతో పాటు అందులో నటీనటులందరూ తమ అద్భుత నటనతో లెక్కలేనన్ని అవార్డులందుకొన్నారు. ముఖ్యంగా ఈ చిత్రంలో కథానాయిక పాత్రలో అల్కా  కుబల్ చక్కగా రాణించారు. అలాగే కథలో ఆమె తండ్రిగా విక్రం గోఖలే అభినయం అత్యద్భుతం. మహారాష్ట్రలో ఎంతటి మారుమూల గ్రామంలోని ప్రజలకైనా ఈ చిత్రంలోని "మాజా సోనూలా సోనూలా", "నేచలీ మహెర్చీ సాడీ" అనే పాటలు కాస్తో కుస్తో తెలిసే యుంటుందనేది గ్యారెంటీగా చెప్పవచ్చు. ఏడాది పాటు హౌస్‌ఫుల్ కలెక్షన్లతో నడచిన ఈ చిత్రాన్ని చూచిన ఎంతటి కఠినాత్ముడికైనా కళ్ళవెంట జలజలా కన్నీరు రాలక మానవు. కథ, చిత్రీకరణ నటీనటుల ఎన్నిక అన్నీ చక్కగా కుదిరితే ఇలగాక ఎలాయౌతోంది? అయినా అసలు సంగతి తెలుసా? ఈ చిత్రం కథా రచయిత తెలుగు వాడే. చిత్రం తొలుత (1990లో) తీసింది కూడా తెలుగులోనే. చిత్రం పేరు "పుట్టింటి పట్టుచీర". కాని పుట్టినింటిలో ఈ 'చీర' (సారీ, చిత్రం)అంతగా (తెరపై) వెలుగులు చిమ్మక పోగా పరాయి గడ్డపై మాత్రం ధగధగా మెరవడంతో పాటు నిర్మాతకు అనంత కనక వర్షం కురిపించింది కూడా. ఏమైనా బంగారం ఎంత సిసలైనదైనా సరైన కమ్మరి చేతిలో పడకపోతే అది సరైన రూపు దిద్దుకోలేదు కదా ! అదే జరిగిందిక్కడ.

– థామస్ రెడ్డి







# నటులే నాయకులైన వేళ...

"సినిమాను తక్కువగ అంచనా వేయకండి, సినీస్రష్టలు ఏదోఒకనాడు మానవజాతికి శాసన కర్తలు అవుతారు"  అని ఏనాడో జార్జి బెర్నార్డ్ షా జోష్యం చెప్పారు.

నాఋషీ కుర్మతే కావ్యం ! ఋషి కనుకనే బెర్నార్డ్ షా ఎన్నో కావ్యాలు సృష్టించడంతోపాటు, భవిష్యత్తులో జరుగబోయేదాన్ని కూడ ముందుగానే దర్శించగలిగారు. మొదట తమిళ చిత్ర పరిశ్రమ తర్వాత తెలుగు సినీరంగం తమ తమ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులను అందించి బెర్నార్డ్ షా పలుకుల్ని నిజం చేశాయి. ప్రపంచాన్ని శాశించే అమెరికా దేశానికి ఒకనాటి అధ్యక్షుడైన రోనాల్డ్ రీగన్ కూడా ఒకప్పుడు సినీనటుడే. ధక్షిణాదిలో ముఖ్యమంత్రులైన సినీనటులు యంజిఆర్, ఎన్టీఆర్ ఇద్దరూ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాత్రలతోనే సినీరంగ ప్రవేశం చేయడం యాధృచ్ఛికమైనా, వారు ఫిలింఫీల్డ్‌లో పొందిన పేరుతో రాష్ట్రాధినేతలు కావడం గమనించదగ్గ విషయం. అలాగే మహిళల్లో తెలుగుతెరపై తన అద్భుత నటనతో వెలుగులు జిమ్మిన జయలలిత కూడా మూడు పర్యాయాలు తమిళనాడుకు ముఖ్యమంత్రి అయింది. అవిఅలా ఉంచితే శాసనసభ, శాసన మండలి, రాజ్యసభ, లోక్‌సభల్లో కూడా సభ్యులుగా ఎన్నికై ఓ వెల్గు వెల్గిన కృష్ణంరాజు, జయప్రధ, జయసుధ, విజయశాంతి, కృష్ణ, కోట, చిరంజీవి మున్నగువారు కూడా తెలుగు చిత్ర సీమలో వెల్గిన నటులు, నటీమణులే. ఇక హిందీ ఫీల్డ్ విషయం చెప్పనక్కర్లేదు అక్కడ సినీరంగానికి రాజకీయలకీ ఏనాటినుండో అనుబంధముంది అదో ప్రవాహంలా నేటికి సాగుతూనేయుంది. ఏది ఏమైనా ఇతర ప్రాంతాల్లో నాయకులైన నటులు ఎంత ప్రజాసేవ చేశారో తెలీదు కానీ ఎన్టీర్ యుగం మాత్రం రాష్ట్ర రాజకీయాల్లోనూ ప్రజాజీవనంలో మార్పు తెచ్చిందనేది నగ్నసత్యం.

– థామస్ రెడ్డి

- జి. గంగాధర్ (సిర్ప)
సీనియర్ రిపోర్టర్ 'సాక్షి'

# వ్యక్తిత్వ వికాసంతోనే అభివృద్ధి



ప్రకృతి సంపద అనంతమైంది. ఈ సంపదను మానవుడు తన మనుగడకు ఉపయోగించు కుంటున్నాడు. వేల సంవత్సరాలుగా ఈ ప్రయత్నం కొనసాగుతూనే ఉంది. రాతియుగం నుంచి ఆధునిక యుగం వరకు చరిత్రను పరిశీలిస్తే మానవ ప్రతిభకు ఉన్న విలువేమిటో అర్థమవుతుంది. వ్యక్తిత్వ వికాసంతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. అయితే వ్యక్తి వికాసానికి సంబంధించిన పాఠాలు విద్యార్థులకు బోదించనందు వల్ల ఎంతో నష్టం జరుగుతుంది. ఆ లోపాన్ని పూరించడానికి ప్రస్తుతం తీవ్రమైన ప్రయత్నం జరుగుతుంది. విలవలతో కూడిన జీవిత ఆవశ్యకతను ప్రభుత్వం పాఠ్యాంశాల ద్వారా పిల్లలకు బోధించడం లేదు. మహాత్ముల స్ఫూర్తి దాయక జీవితాలను వారికి తెలియనివ్వడంలేదు. జీవితంలో ఎదురయ్యే అనేక సవాళ్లను ఎలా అధిగమించాలనే మానసిక స్థైర్యాన్ని పాఠ్యాంశాలు బోదించడంలేదు. జీవితమంటే ఏమిటి ? జీవితాన్ని ఆనందమయం చేసుకోవడం ఎలా ? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలను పిల్లలకు అందించడం లేదు. దీనివల్ల వారికి జీవితమంటేనే అవగాహన లేకుండా పోతోంది. అల్పబుద్ధులై అల్పలక్ష్యాలను కలిగి ఉంటున్నారు. ఆదర్శాలు, విలువలు కొరవడిన సమాజం తయారవుతోంది. కేవలం జీవనోపాధి కోసమే విద్య అనే భావం విద్యార్థుల్లో, తల్లితండ్రుల్లో ఏర్పడిపోయింది. వ్యక్తి వికాసం కోసం ప్రస్తుత విద్యావిధానం ఉపయోగపడడం లేదు. అందువల్లనే వ్యక్తి వికాసానికి సంబంధంచిన పుస్తకాలకు మార్కెట్లో విపరీతమైన గిరాకీ ఏర్పడింది.

ప్రతి మనిషికి ప్రతిభ ఉంటుంది. ఆ ప్రతిభకు సాన బెట్టడం ద్వారానే వ్యక్తిత్వం వికసిస్తుంది 'ఈ పని చేయవలెను' అని ఒక సారి మనసులో ముద్రపడిన తరువాత మన ప్రయత్నాలు కూడా మన ఆలోచనలకనుగుణంగానే ఉంటాయి 'చేయగలను' 'చేసి తీరుతాను' అనె ధృడమైన విశ్వాసముంటే ఆ పని చేయడంలో ఎన్ని అడ్డంకు లెదురైనా వాటిని సాధించి తీరుతాం. 'సాధన చేయుంరా నరుడా సాధ్యం కానిదీ లేదురా' అని పెద్దలు చెప్పారు. వెయ్యి మైళ్ల దూరాన్నైనా ఒక అడుగుతో ప్రారంభించారు. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పాఠాలు ప్రాథమిక స్థాయిలోనే బోధించాలి. పాఠ్యాంశాల్లో ప్రతిభకు సానబెట్టే అంశాలు లేక పోవడం పెద్ద లోపంగా భావించాలి. ఈ కారణంగానే ప్రస్తుతం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాలకు మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంది. దీనికి సంబంధించిన పాఠాలు 'రేపు' పత్రికద్వారా ప్రారంభమయ్యాయి. 40 సంవత్సరాల కాలంలో వందల పుస్తకాలు ప్రచురితమయ్యాయి. అనేక పత్రికలు వ్యక్తిత్వ వికాసంపై కొత్త శీర్షికలు ప్రవేశ పెట్టాయి. అయినప్పటికీ ఈ విషయంపై ఇంకా కొత్త ప్రచురణలు వెలువడ వలసిన అవసరం ఎంతో ఉంది. కొత్త కోణాలలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వ్యాసాలు వెలువడ వలసిన అవసరం ఎంతో ఉంది. ఆ అవసరాన్ని కొంత మేరకైనా తీర్చాలనే ఉద్దేశంతో ఈ వ్యాసం రాస్తున్నాను.



ముందుగా మనకు ఇష్టమైన పనిని ఎంచుకోవాలి ఆ పనిలోనే నైపుణ్యత సాధించాలి. అయితే మాటల్లో చెప్పినంతగా, ఆచరణలో పనులు సులువుగా జరగవు. ప్రతి ప్రయత్నంలోనూ అనేక అడ్డంకులు ఎదురవుతాయి. మనల్ని నిరుత్సాహ పరుస్తారు. 'ఈ పని నీవు చేయలేవు' అనవసరంగా సమయాన్ని వృధా చేస్తున్నావని వెనక్కి లాగే ప్రయత్నం చేస్తారు. పట్టుదల వదలని విక్రమార్కుడిలా ముందుకు సాగాలి. ఒక గమ్యాన్ని ఏర్పరుచుకోవాలి. ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుంటే మీ ఆలోచనలు కూడా ఉన్నతంగానే ఉంటాయి. మీ సామర్థ్యం కూడా పెరుగుతుంది. ఆశయాలకూ శక్తి సామర్థ్యాల మధ్య అగాధం పెరగకుండా చూసుకోవాలి. మన సామర్థ్యాన్ని సరిగా అంచనా వేసుకోవాలి.

మన ఆలోచనలు ఎల్లప్పుడు ఒకేలా ఉండవు. ఒకసారి ఉత్సాహంగా ఉంటాం, మరో సందర్భంలో నిరుత్సాహంగా ఉంటాం. అనేక రకాలైన సమస్యలు మనల్ని వేధిస్తాయి. ఫలితంగా ఒత్తిడికి గురవుతాం. సమస్యలు తలెత్తినప్పుడు అవి ఎందుకు తలెత్తాయో శాస్త్రీయంగా ఆలోచించుకోవాలి. అన్ని కోణాల నుంచి వాటిని విశ్లేషించుకావాలి. అప్పుడే పరిష్కారం లభిస్తుంది. మంచి జరిగినప్పుడు ఉత్సాహ పడడం, చెడు జరిగినప్పుడు నిరుత్సాహ పడడం మానుకోవాలి. "మీకు ప్రశాంతతను ఇవ్వగలిగేది ఎవరో కాదు మీరు మాత్రమే" అంటాడు లార్డ్ ఎమర్సన్. ఒక నిర్దిష్ట లక్ష్యం ఏర్పరుచుకుని దాన్ని సాధించు కోవలసిందే మీరే అందుకు కష్టాన్ని, కన్నీళ్లను, చెమట చుక్కల్ని చెందించాల్సిందీ, చిక్కుల్ని ఎదిరించాల్సిందీ మీరే. జీవితమంటే పూలపాన్పుకాదు. జీవితమంటే పోరాటం, జీవితమంటే ప్రతి మనిషి వ్యక్తిగత పోరాటం. ఈ పారాటంలో విజేతలైన వారినే సమాజం గుర్తిస్తుంది. ఒకప్పుడు మనల్ని నిరుత్సాహ పర్చిన వారే అభినందిస్తారు. మనల్ని ఆదర్శంగా తీసుకుంటారు.

లక్ష్యాన్ని చేరుకునేందుకు నిద్రాహారాలు మాని కష్టపడాలి. రోజుకు 18 గంటలు కష్టపడాలి. తెలివిగా ఒక వ్యూహంతో సాగాలి. ఇందుకు మెదడును సిద్ధపరచాలి అందుకు దానికి మంచి శిక్షణ ఇవ్వాలి. ఎప్పటికప్పుడు ఆ మెదడు కష్టాల్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. తెలివి తేటల్ని సానబెట్టుకుంటూ ఉండాలి. కాళరాత్రి కటిక చీకటి తరువాత మాత్రమే ఉదయపు కాంతి వెలుగులు వస్తాయన్న సత్యాన్ని జీర్ణించుకోవాలి. అలాంటి శిక్షణ, స్థాయి, సామర్థ్యం మీ మెదడుకు వస్తే మీ లక్ష్యాన్ని మీరు సునాయాసంగా చేరుకోగలరు.

లక్ష్యం దరి చేరాలంటే ముందు దానికోసం తపించాలి ఆశావాదీగా బతికితే లక్ష్యాన్ని చేరుకోవడమే కాదు గుండెకు కూడా ఎలాంటి గుబులు ఉండదంటున్నారు, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ శాస్త్రవేత్తలు. యూనివర్సిటీ ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది, ఆశావాదీగా, ఆనందంగా జీవించే వారిలో ఎలాంటి గుండె జబ్బులు లేనట్లు తమ పరిశోధనలో తేలిందని డాక్టర్ జూలియా బోహెమ్ తెలిపారు. ఆశావాదుల్లో హృదయం సరైన స్థాయిలో కొట్టుకుంటుందని దానితో ఎలాంటి సమస్యలు ఉండవని పేర్కొన్నారు. ఈ వివరాలను సైకలాజికల్ జర్నల్ బులెటిన్‌లో ప్రచురించారు.

❋❋❋


## URGENTLY REQUIRED

**For the following posts at The Bombay Andhra Mahasabha & Gymkhana**

**1. Manager (Post 1)**

**Age : 30 - 40 yrs. Min. Qual.: B.Com**

With Knowledge of English, Hindi, Marathi & Telugu language besides Computer proficient preferably Tally software

Should also be very proficient in oral and written communications.

**2. Office Asst. (Post 1)**

**Age : 22 - 40 yrs, Min. Qual.: 12th**

With knowledge of English, Hindi, Marathi & Telugu languages. Knowledge of Computer skills is a must.

Should also be very proficient in oral and written communications

**3. Accountant / Cashier**

**Age : 22 - 40 yrs. Min. Qual.: B.Com graduate**

With experience in book keeping and auditing candidate should be conversant with computer knowledge in Tally systems as additional and would be given preference for short listing.

Salary is negotiable

Apply or E-mail your CV immediately mentioning the post applied for with present and expected salary & other details to :-

**The General Secretary, The Bombay Andhra Mahasabha & Gymkhana, 10/C, L. Nappoo Rd, Hindu Colony, Dadar (E), Mumbai - 400 014. Phone: 2414 4377/88**
**email.: *mahasabha@gmail.com***

## కింద ఇవ్వబడిన పోస్టులకు దరఖాస్తులు వెంటనే కావలెను.

మేనేజర్ - (01), ఆఫీస్ అసిస్టెంట్ - (02), అకౌంటెంట్/క్యాషియర్ (01)

కనీస అర్హతలు

**మేనేజర్** - వయస్సు - 30 నుండి 40 సంవత్సరాలు, లేదా ఏదైనా డిగ్రీ, కంప్యూటర్, ట్యాలి, వర్డ్, ఎక్సెల్, తెలుగు, ఇంగ్లీషు, హిందీ, మరాఠీ భాషపై అవగాహన కలిగి ఉండవలెను

**ఆఫీస్ అసిస్టెంట్** - వయస్సు - 22 నుండి 40 సంవత్సరాలు, 12వ తరగతి, కంప్యూటర్ నాలెడ్జ్, తెలుగు, ఇంగ్లీషు, హిందీ, మరాఠీ భాషపై అవగాహన కలిగి ఉండవలెను

**అకౌంటెంట్/క్యాషియర్** - వయస్సు - 22 నుండి 40 సంవత్సరాలు, లేదా ఏదైనా డిగ్రీ, కంప్యూటర్, ట్యాలి, వర్డ్, ఎక్సెల్,బుక్ కీపింగ్ మరియు ఆడిటింగ్ అనుభవం కలవారు అలాగే తెలుగు, ఇంగ్లీషు, హిందీ, మరాఠీ భాషపై అవగాహన కలిగి ఉండవలెను

వివరాలకు - మీ బయోడేటాతో మహాసభ ఆఫీస్‌లో సంప్రదించండి

**అడ్రసు -**

**ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా**

**10/సి, లఖంసీనప్పూ రోడ్, హిందు కాలని, దాదర్ (ఈస్ట్), ముంబయి - 400 014, ఫోన్.- 022 - 2414**




# YOUR ONE STOP SHOP

## For all Insurance & Investment related services

Are you looking for free Insurance & Investment quotes or information on following products?

PG Investment Shop is your one stop destination. Visit us *Reliable* and *Trust* worthy services.

*Flash News !*

**New Plan From LIC**

**Jeevan Ankur**



**Specially designed educational for child & other needs**

*Flash News ! !*

Rs.2600/- p.m. after 60 m

**DOUBLE LAKHPATI RD SCHEME**

HDFC DEPOSITS

| Period | 33 months |
|---|---|
| Mly Int (8.50%) | 783 |
| Cumulative Option (9.75%) | 1,29,025 |
| Investment Amt Rs.1,00,000/- | |

Sr. citizen 0.25% extra Int.

*Flash News ! ! !*

**Mediclaim Plans**

& STAR

- NO MEDICAL
  AGE UPTO 45 / 50 YRS
- NO MEDICAL
  FOR SENIOR CITIZENS
- CASH LESS
  FACILITY AVAILABLE ALL OVER INDIA
- PORTABILITY
  YOUR EXCITING MEDICLAIM POLICY SHIFT TO MY OTHER INSURANCE CO. CONTINUITY BENEFITS ALLOWED.

& STAR

**Just Pay Rs.1105/-**

**Insured Rs.10 Lacs for Accidental Death cover, permanent/ partial disability and loss of salary benefit.**

If you are looking for

Renewal of your

**CAR / MOTOR CYCLE Insurance**

**Just Dial & Ask**

**PG INVESTMENT IS**
**One Stop Investment Shop**

- LIC Renewal Collection point
- New Passport
- New Pancard
- Income Tax Returns
- Gold Funds
  Safe & Secure
  Invest in Gold Fund through SIP or Lumpsum.

**Ask me your problems or information of Insurance and Investment related products.**

**PG. Gangadhar :**
**9004039150 / 2491 3408.**

E- Mail: pginvestus@yahoo.com
Web Site: www.pginvestus.com

Office : PG INVESTMENT SHOP B.D.D. Bldg. No.94. Shop No.20. Grd. Flr. Worli. Mumbai – 400 018.




# మహాకవి గురజాడపై

## మరికొన్ని కోణాల్లో పరిశోధన ఆవశ్యకత

మచ్చ ప్రభాకర్
9323183896

మహాకవి గురజాడ మూడు యాభైల జయంతి వేడుకలు ఈ యేడు తెలుగు, సాహితీ లోకం జరుపుకుంటున్నది. ఈ సందర్భముగ అయితేనే ఆయన ఆలోచనా విధానం ఆ మహాకవి వ్రాసిన సాహిత్యం ద్వారా మరో కొత్త కోణంలో సమగ్ర పరిశీలన అవశ్యకతను గుర్తింపజేస్తుంది. జనానికి దూరంగా వందల ఏళ్ళుగా కొనసాగిన ప్రబంధ గ్రాంధిక, సంస్కృత సాహితీ వికాసాలను భిన్నంగా, అందరూ నడిచే దారిలో గుడ్డిగా అనుకరిస్తూ నడవక, దారి లేకున్నా తనే సరిక్రొత్త దారివేసి ఆనాటి సాంప్రదాయ కాలంలో తన మిత్ర బృందంతో ధైర్యంగా ముందుకెళ్ళడం ఒక్క గురజాడకే సాధ్యమైంది. కాని చివరి దశలో ఆ మహాకవి వ్రాసిన సాహిత్యాన్ని, ప్రత్యేక దృష్టితో పరిగణంలోనికి తీసుకోకుండా, నిర్లక్ష్యంతో తగిన మేరలో న్యాయం చేయకపోవడం తెలుగు సాహిత్యానికి తీరనిలోటు. మరీ ముఖ్యంగా "కళింగ యుద్ధం" చారిత్రక పరిశోధన గ్రంధం వ్రాసే సమయాన తలఎత్తిన గ్రాంధిక, వ్యవహారిక భాషా వివాదం పలువురికి తెలిసినదే. పాళీ భాషలో ఈ అంశంపై అత్యధిక సమాచార సేకరణ లభించగలదని తెలుసుకొని అందుకోసం బెంగాల్ తదితర ప్రదేశాలకు వెళ్ళి ఎంతో వ్యయప్రయాసాలకు ఓర్చుకొని కృషిచేసిన ఆధారాలు ఆయన వ్రాసిన లేఖల ద్వారా (ముని సుబ్రమణ్యం) తెలుస్తుంది. ఇందులోనూ ఎన్నో చరిత్ర వక్రీకరణలకు అపోహలకు దోహదం చేయడం శోచనీయం. ఆయన ఎంచుకున్న దారి ముళ్ళబాటైన ధైర్యంగా ఒక్కడే ముందుకెళ్ళడం వలన సహజంగానే ఆయన దృక్పధాన్ని నచ్చనివారు ఎదురుదాడికి "ఆకాశరామన్న" పేరుపై (ప్రత్యక్షంగా దిగే ధైర్యంలేక) దాడి జరిపినా, సంయమనంతో అన్ని వర్గాల వారిని ఒప్పించేరీతిలో  విరోదులపై ఏమాత్రం పౌరుష పదజాలం ఉపయోగించక తనదైన శైలిలో జవాబు చెప్పడం గురజాడ ప్రత్యేక లక్షణం భవిష్యత్తును ముందే ఊహించేవాడు కవి, తత్వవేత్త, ద్రుష్ట అని స్పష్టంగా గుర్తించి పురోగమనవాని గురజాడ. అటు ఇంగ్లీషు భాషపై ఇటు గ్రాంధిక, సంస్కృత భాషపై గట్టి పట్టుండి తర్వాత వ్యవహార తెలుగు భాషను ఎన్నుకోవడంలో ఆయన చూపిన ధైర్యం, ప్రతిభ, క్రొత్తదారి అనూహ్యమైనది. ఆధునిక తెలుగు సాహిత్యానికి మూల పునాదిగా, అధ్యుడుగా గుర్తింపు పొందినా, నాటికి గల చారిత్రక, సామాజిక నేపధ్యం, ఎంచుకున్న మార్గాలు క్రొత్త కోణాల్లో తెరచిన ఎన్నో క్రొత్త దారులు, అవగాహనలు, దృక్పధాలపై సమగ్ర పరిశీలనలో ఎంతో లోటు కానరావడం విశేషం.

ఉదాహరణకు - గురజాడ సాహిత్యంపై వెలువడిన పలు పరిశోధనా విశ్లేషణ గ్రంథాలపై అందులో ప్రముఖులపై ఒక దృష్టి సారించి లోతుగా తిరిగి పున  సమీక్షించండి. మహాకవి శ్రీశ్రీ, డా॥ సి.నారాయణరెడ్డి, ఆరుద్ర నుంచి సెట్టి ఈశ్వరరావు, నార్ల వి. కె.వి.రమణారెడ్డి లాంటి ఎందరో ప్రముఖ సహితీవేత్తలు, విమర్శకుల గ్రంథాలను తిరగదోడండి ముందుగా ఇంతవరకు గురజాడ అంత ఎత్తుకు కనీస తాత్విక దృక్పధం, సమతా సామాజిక న్యాయదృష్టి, లౌకిక దృష్టిస్థాయికి వీరిలో కొందరు తమమేరలో చేరుకోగల్గినా, చేరుకోలేకపోయినా సాహిత్య రంగంలో అంతటిస్థాయిని అందుకోలేక పోవడం పరిశీలనా అంశం ప్రత్యేకించి భారతీయ ప్రాచీన భాషా, సాహిత్య సంస్కృతులపై అందులో చాందస, హైందవ మత సాంప్రదాయ, విషమతోధోరణులపై ఎక్కుపెట్టిన విమర్శ అస్త్రాలు పాత క్రొత్త మేలు కలయికలతో ఆయన చూపిన మార్గం, "కళింగ యుద్ధం" కోసం ఆయన చూపిన చరిత్ర పరిశోధన చొరవ (అపరిష్కృత మార్గం) సంస్కృత భాషతో బాటు "పాళీ" భాషపై దృష్టి సారించిన విధానం, కార్యాచరణ అనూహ్యాం ఈ నాటికీ ఆలోటును పూరించలేక పోవడంలో ఈ దేశ మూలవ్యవస్థ విషమతా పునాదులే మూలకారణం. బలమైన తిరోగన వాద, భావానాద భావజాలం, కులసమస్య, అంటరానితనం, పెట్టుబడిదారీ గ్లోబల్ ఆర్థిక సంక్షోబాల పరిణామాలు ఒకటేమిటి అన్ని రకాల నిత్యజీవన సమస్యలతో ముడిపడిన అశేష ప్రజానీక సమస్యలకు కవులు, రచయితలు సమగ్ర మూల వ్యవస్థ మార్పులతో సీరియస్‌గా ముందు చూపుతో వెళ్ళాల్సిన చారిత్రాత్మక భాద్యత ఉంది. అందుకు గురజాడ తాత్విక సాహితీ భావజాలాన్ని పాక్షిక కోణాల్లో ఆలోచించక వెలుగుకు నోచుకోని మరోవైపు కోణంతో పరిశీలించి ఎదుగు ఆవశ్యకత ఎంతో ఉంది.

సాహితీ దర్పణం

"పితృ దినోత్సవ" సందర్భంగా....

# "నాన్న" యాదిలో

కవిత

నాన్న మనసు వెన్న పూస
నాన్న మాట బతుకు బాట
ఉన్నంతలో నాన్న గుణం
మిన్నంటే దాత గుణం.

కడు పేదగా తా బెరిగినా
కడుపు చంపుక తా తిరిగినా
కడుపునింపి మము పెంచాడు
'గడప'దాట నీయలేదు.

విద్యా బుద్ధులు మాకునేర్పి
వినమ్రతతో తాబెరిగి
ఎవ్వరినీ నొప్పించక
అందర్నీ వొప్పించి
బాధ్యత నెరవేర్చాడు.

అన్నదమ్ముల్లనైనా
అక్కచెల్లండ్లనైనా
సమముగానే పెంచాడు !
ఉన్నంతలో అందరికీ
సబబుగానే పంచాడు !

అంతిమదశలో తాను
ఆత్మీయుల కలుసుకొని
అందరికీ ధైర్యమిచ్చి
'అమ్మ'ను మాకు చూయిస్తూ
అశృవులు నిండిన కళ్ళతో
అశువులు బాశాడు నాన్న.
ఆ బ్రతుకే మాకాదర్శం
మాకదే ఆశీర్వచనం.

ఆనంద భారతి
(నతిమెట్ల యెల్లన్న)

# ఎందుకీ స్వాతంత్ర్యం ?

కవిత

వేదభూమి, పుణ్యభూమి, నాజన్మభూమి
వీరవనితలు, ఋషీవరుల పుట్టినిల్లు నాదేశం
దాన కర్ణులెందర్నో కన్న జనని నా భారతమ్మ !
సత్యం అహింసలకు ఆలవాలం నా జనని
రాం-రాహీము-సిక్కు-ఇసాయిాల్ని
ఒక ఇంటిలో పెంచిన తల్లి నా భారతి !
పాడి పంటలకు - సమత - నవతలకు
రత్నగర్భ నాజనని !
ఈ నేల, ఈ మట్టి, ఈ నదులు, ఈ వనరులు
నన్నిటా వికసించేది నాతల్లి నువే !
అన్నీ ఆ తల్లి మెడలో వొదిగే మణిహారాలే !
కానీ!
మరేది, మార్చేది మారుతున్న మనుషులే !
తరతరాల నడుమ, తార తమ్యాలకు నెలవు
తారలనంటుతున్న ఈ (వా)నరుల దురేశే !
విశమిస్తున్న దురాశే !

కులం, మతం, నేల, గాలి, నింగీ నీరంతా
రాజకీయరంగు పులుముకొని
స్వార్థం పేరుతో రచ్చకెక్కు తున్నాయీ నాడు !
విషం కక్కు తున్నయిచట !

జన సంపద కాజేస్తూ
రాజులే రాక్షసులై
స్వాతంత్రం దోచేస్తూ
రాజ్యమేలే దేశంలో
రైతన్నకు రక్షణేది ?
కార్మికుడికి కాపరెవరు ?
నేతలే బరువైన నేలకు
రాజ్యమేల ?
స్వరాజ్యమేల ?
స్వాతంత్రమేల ?

పొన్నూరి భారత లక్ష్మి

# చరిత్రలో ఈరోజు ప్రత్యేకత...

## జూలై

| తేదీ | సందర్భం | కాలం |
|---|---|---|
| 1. | జాతీయ వైద్యుల దినోత్సవం | |
| 4. | అల్లూరి సీతారామరాజు జయంతి | 1897 - 1923 |
| 6. | దలైలామా జన్మదినం | 1935 |
| 6. | సర్ థామస్ మన్రో వర్ధంతి | 1761 - 1827 |
| 6. | మంగళంపల్లి బాల మురళీకృష్ణ జన్మదినం | 1930 |
| 7. | నండూరి సుబ్బారావు జయంతి | 1933 - 2000 |
| 10. | వీర్‌సావర్కర్ వర్ధంతి | 1883 - 1966 |
| 11. | ప్రపంచ జనాభా దినోత్సవం | 1987 నుండి |
| 15. | దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి | 1909 - 1981 |
| 20. | చంద్రమండలంపై ఆర్మ్‌స్ట్రాంగ్ కాలిడిన రోజు | 1969 లో |
| 22. | త్రివర్ణ పతాకానికి అధికారిక ఆమోదం | 1947 లో |
| 22. | దాశరథి కృష్ణమాచార్యులు (కవి) జయంతి | 1925 - 1987 |
| 23. | బాలగంగాధర్ తిలక్ జయంతి | 1856 - 1920 |
| 24. | అయ్యంకి వెంకట రమణయ్య జయంతి | 1890 - 1979 |
| 24. | గుర్రం జాషువా (కవి) వర్ధంతి | 1895 - 1971 |
| 25. | శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ స్థాపన | 1981 లో |
| 26. | కార్గిల్ విజయోత్సవం | 1999 లో |
| 27. | పి.టి. ఉష (పరుగుల రాణి) జన్మదినం | 1964 |
| 29. | జె.ఆర్.డి. టాటా జన్మదినం | 1877 - 1993 |
| 29. | డా॥ సి నారాయణ రెడ్డి (కవి) జన్మదినం | 1931 |
| 31. | ప్రేమ్ చంద్ (రచయిత) జయంతి | 1880 - 1936 |

## ఆగష్టు

| తేదీ | సందర్భం | కాలం |
|---|---|---|
| 1. | బాలగంగాధర్ తిలక్ వర్ధంతి | 1856 - 1920 |
| 2. | పింగళి వెంకయ్య జయంతి | 1876 - 1953 |
| 4. | జంధ్యాల పాపయ్య శాస్త్రి జననం | 1912 - 1992 |
| 6. | హిరోషిమపై విధ్వంసం | 1945 లో |
| 6. | తెలుగు అకాడమీ స్థాపన | 1968 నుండి |
| 7. | బెజవాడ గోపాల రెడ్డి జయంతి | 1907 - 1997 |
| 10. | క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభం | 1942 లో |
| 12. | లైబ్రేరియన్ల దినోత్సవం | 1972 నుండి |
| 15. | భారత స్వాతంత్ర్య దినోత్సవం | 1947 నుండి |
| 15. | నాగభైరవ కోటేశ్వరరావు (కవి) జన్మదినం | 1931 |
| 17. | కొండవటిగంటి కుటుంబరావు వర్ధంతి | 1909 - 1980 |
| 18. | సుభాష్ చంద్రబోస్ వర్ధంతి | 1897 - 1945 |
| 20. | రాజీవ్ గాంధీ జయంతి | 1944 - 1991 |
| 23. | టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి | 1872 - 1957 |
| 24. | దాశరథి రంగాచర్య జన్మదినం | 1928 |
| 26. | డా॥ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్థాపన | 1982 లో |
| 27. | మదర్ థెరిసా జన్మదినం | 1910 - 1997 |
| 28. | ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపన | 1919 లో |
| 29. | గిడుగు రామమూర్తి జయంతి | 1863 - 1940 |
| 31. | ఆదిభట్ల నారాయణ దాసు జయంతి | 1864 - 1945 |
| 31. | ఆరుద్ర జయంతి | 1925 - 1998 |

## డియర్ మెంబర్స్



"దర్పణం" పట్ల మీ అభిమానాన్ని, కవితలు, కథల పట్ల మీ అభిప్రాయాలను మాకు తరచుగా ఉత్తరాలు, లేదా ఎస్‌ఎమ్‌ఎస్ ద్వార తెలియజేస్తూ మీ ఉత్తమాభిరుచిని వ్యక్తం చేస్తున్న విధానం మా కెంతో ఆనందం కలిగిస్తోంది. మీ అభిప్రాయాలకు ప్రతిబింబంలా "దర్పణం" తీర్చిదిద్దుతామని హామి ఇస్తున్నాము. దర్పణం' గురించి మీ అభిప్రాయాలు రాయండి.

మీ
ప్రధాన సంపాదకులు

## సభ్యులకు మనవి

- మీ చిరునామా గానీ, ఫోన్ నెంబర్ గానీ మారితే రాసి పంపండి.
- కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న కథలు ఇంట్లాంటివి రాసి పంపండి.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్య మున్నగు రంగాల్లో ఏదేని అవార్డు రివార్డు పొందినట్లయితే మాకు తెలుపండి.... ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమని హామీ పత్రం జతచేయండి. ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. ఉత్తర ప్రత్యుత్తురాలకు, వాద వివాదాలకు తావు లేదు.
- పెండ్లిరోజులు, పుట్టిన రోజుల వివరాలు తెలుపండి.


SV
SINCE : 1985
S. V. CLASSES
(The Scholar's Classes)
Hearty Congratulations !
TO THE S.S.C. - 2012 TOPPERS
79% KALAL ROCKY (V.B.M)
79% H. SUPRIYA (Sacred Heart)
79% KAZI ARFAT (Anjuman Islam)
79% BASANI POOJA (St. Colombo H. S.)
79% NANPURI PRASHANT (A.E.S.H.S)
78% SHAIKH OSAMA
78% RAPELLI MANASA (A.E.S.H.S)
78% GAJAM HARISHA (A.E.S.H.S)
78% RAMGIRI NIKHIL (A.E.S.H.S)
78% GAJJAL APARNA
78% GUPTA ANKIT
77% KANJARA NEHA (Sacred Heart)
76% DASARI BHARGAVI
76% DAL JAYESH (Holy Cross)
76% KOPPU RAVALI (A.E.S.H.S)
76% JAISWAL AKASH
76% SUNKA RAVALI (A.E.S.H.S)
76% ASAM AJAY (A.E.S.H.S)
76% ALLE AKHILENDRA
75% GONE DEEPTI (Convent Girls)
75% (Holy Cross)
75% GUDELLI NIKHIL (A.E.S.H.S)
75% SALLAGARGI VISHAL
74% ATTIMALLA SNEHA
74% KUMAVAT JITENDRA
74% DANTALA BHAVANI (A.E.S.H.S)
74% GAJANGI ARCHANA (A.E.S.H.S)
74% R. BHUSHAN
74% LINGAM SAINATH (Holy Cross)
73% NAGVEKAR AMEYA (Sacred Heart)
73% JINDAM LAVANYA (A.E.S.H.S)
73% M. ARCHANA (A.E.S.H.S)
73% MADAS PRIYANKA (Little Star H. S.)
72% BHOGA SHRADDHA (Convent Girls')
72% KURIL SACHIN
72% REGUNTA SURAJ (A.E.S.H.S)
72% KOKKULA GIRISH (A.E.S.H.S)
72% M. RAJASHEKAR (A.E.S.H.S)
72% GUPTA SUNNY
72% MORE OMKAR
72% PRAJAPATI VINITA (Holy Cross)
71% BOMMENA KALPANA (Sacred Heart)
71% VEMULA PRASUNA (St. Colombo H. S.)
71% SANKU AISHWARYA (Holy Cross)
71% TATIPAMULA VIDYA
71% GUDELI NAMRATA (A.E.S.H.S)
71% SAIVE RAJESH (Holy Cross)
70% PULI SOUNDARYA (A.E.S.H.S)
70% MISHRA PRIYA
70% RAKHANGI ARSHI (Holy Cross)
70% KALGUTKAR SHIVANI
MATHS
• SOMAL SOUMYA 148/150
145/150
SCEINCE
95/100 94/100 94/100 92/100 90/100 90/100
SOCIAL SCIENCE
• GUPTA DIVYA 95/100 • ADEPU DIVYA 95/100
93/100 • SOMAL SOUMYA 92/100
• 90/100 • AGARWAL PRIYA 90/100
ENGLISH
87/100 94/100 82/100 89/100
MARATHI
90/100 89/100 88/100 87/100
HINDI
• GUPTA DIVYA 93/100 • SOMAL SOUMYA 89/100
87/100 • SOMAL SOUMYA 87/100
• Above 80 % - 33 Students • Above 75 % - 57 Students • Above 60 % - 144 Students
Overall Passing Result - 99%

Regd. F-21946 ESTD :1999

# ముంబయి తెలుగు ఎడ్యుకేషన్ సొసైటి
# MUMBAI TELUGU EDUCATION SOCIETY
# मुंबई तेलुगु एज्युकेशन सोसायटी

(Education is Path of our Progressive Life)

½, Lady Ratan Housing Complex, D. S. Road., Worli, Mumbai - 400 018. Tel. : 2494 2299



Manthena Ramesh

MTES's **Disha** Technical Institute

# FREE

## VACATION BATCHES FOR :





- **Computer Courses**
- **Drawing Classes**
- **Calligraphy**
- **Mehandi Courses**

MTES's Disha Technical Institute is offering a good opportunity for interested people, and introducing ABOVE MENTIONED COURSES FREE for Poor people.

**: FOR MORE INFORMATION CONTACT :**

Room No.6, Ground Floor, Ganpatrao Kadam Marg Municipal School, G.K. Marg, Lower Parel, Mumbai - 400 013. | Tel.: 2496 2299 | Email : mtes_education@rediffmail.com | Website : www.mtes.co.in



Prahlad Sherlad (General Secretary)

Hari Prasad Kasturi (Working President)

Vasala Shrihari (Working President)


Chintakindi Anand (Vice President)

Gali Murali (Vice President)

K. Govardhan (Treasure)

K. Laxmipathi (Co-ordinator)

MTES's Disha Technical Institute



MTES Computer Classes

ఓం శ్రీ సాయినాథాయ నమః

AIRCONDITIONED

# SAI CLASSES

PROFESSIONAL TEACHERS



Mrs. GVL Gangarajam
(B.Com., B.Ed.)
Principal

## HEARTY CONGRATULATIONS !!!
TO
OUR BELOVED TELUGU STUDENTS ON THEIR SUCCESSFUL ACCOMPLISHMENT AT X (S.S.C.) AND XII (H.S.C.) BOARD EXAMS - 2012
ALL THE BEST WISHES FOR YOUR FUTURE ENDEAVORS

**Our outstanding results (Previous years)**

**Maths Toppers**
- Vasala Srinivas - 99%
- Vuradi Narendar - 95%
- Samala Ravikumar - 91%

**Physics Toppers**
- Vuradi Narendar - 96%
- Samala Ravikumar - 94%
- Vasala Srinivas - 91%

**Chemistry Toppers**
- Vuradi Narendar - 93%
- Bhandari Naresh - 92%
- Samala Ravikumar - 89%

**Biology Toppers**
- Vuradi Narendar - 92%
- Kota Mamata - 91%
- Vasala Srinivas - 90%

**Book-Keeping & Accountancy**
- Samala Vijayalaxmi - 98%
- Anumalla Vinod - 94%
- Kundarapu Swati - 94%
- Dasari Vishnu - 93%
- Dasari Ravi - 95%
- E. Prakash - 94%
- Vemula Ganesh - 94%
- Gajam Triveni - 91%

## ADMISSIONS ARE IN PROGRESS
# VIII, IX, X (SSC)
# XI & XII SCIENCE / COMMERCE

ISEET (Engineering Entrance) / NEET (Medical Entrance)

OFFICE : B.D.D. Chawl No. 109/2 & 110/2, Worli, Mumbai - 400 018.
Mob. : 9821232010 / 9322406757

Advt.